

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 10 జనవరి 2026 | పేజీలు 8


## మక్తల్ పట్టణంలో
# మంత్రి సుడిగాలి పర్యటన

- మక్తల్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- త్వరలో అందుబాటులోకి 150 పడకల ఆసుపత్రి, స్టేడియం
- మంత్రి వాకిటి శ్రీహరి







**మక్తల్ సూర్యన్యూస్:** పట్టణ కేంద్రంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సుడిగాలి పర్యటన చేశారు. ఉదయాన్నే పట్టణంలో కాలనీల్లో తిరిగి వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షంచారు. మక్తల్‌లో 25కోట్లతో నూతనంగా నిర్మించే స్టేడియం స్థలాన్ని పరిశీలించారు. అన్ని హంగులతో అత్యాధునిక స్టేడియంను నిర్మించనున్నట్లు మంత్రి తెలియజేశారు. అనంతరం 3 కోట్ల 70లక్షల వ్యయం తో చేపట్టిన మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులను మంత్రి శ్రీహరి పరిశీలించారు పనులు వేగవంతం చేసి పట్టణ ప్రజలకు త్వరలో అందు బాటులోకి తేవాలని అధికారులను మిగతా 2లో

## జీ రామ్ జీ బిల్లు పై
# కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుంది

### బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ



**జోగులాంబ గద్వాల సూర్యన్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని డీకే బంగ్లాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ జీ రామ్ జీ బిల్లు పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యంతో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ. మరింత మెరుగు పరుస్తూ. జీరామ్‌జీ బిల్లును కేంద్రం తీసుకువచ్చింది. ఎంఎన్ఆర్ఇ జిఎస్‌కి బదులు జీరామ్‌జీ అని పేరు పెట్టడం జరిగింది. గతంలో మహాత్మాగాంధీ పేరు పథకానికి ఉన్నా. ఎప్పుడైనా ఉపయోగించారా..? జీ రామ్ జీ అంటే. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవక మిషన్ గ్రామీణ. వ్యవసాయ పనులు ఉన్న సమయంలో కూలీల కొరత లేకుండా 60 రోజులు హాలీ డే వెసులుబాటు కల్పించింది. కూలీలకు వేతనం పెంచాలని. పని పూర్తయిన 15 రోజుల వ్యవధిలో వేతనం చెల్లించాలని, పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలనే నిబంధనలు కేంద్రం తీసుకువచ్చింది. వికసిత్ గ్రామం కోసం గ్రామ సభ లో ప్రణాళిక తీర్మానం నిర్ణయించాలనే అవకాశం కల్పించడం జరిగింది. నిధుల దుర్వినియోగం జరగకుండా. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకత తీసుకురావడమే కేంద్రం ఉద్దేశ్యం. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం పై బురద జల్లే ప్రయత్నం చేస్తుంది. జీ రామ్ జీ బిల్లు పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుంది. గతంతో పోల్చితే ప్రతి ఏటా ఎక్కువ నిధులు మోదీ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఉపాధి పనులను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికీ అనేక గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్ కి అదనపు గదులు, మిగతా 2లో

# యువకులు రోడ్డు నియమ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలి

- ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించి పట్టణ వీధుల్లో ప్రయాణించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** యువకులు రోడ్డు నియమ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, రోడ్డు భద్రతపై విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండాలని అన్నారు. శుక్రవారం పోలీసు శాఖ, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెల రోజుల జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించి వాహనాల ర్యాలీని పోలీస్ స్టేషన్ నుండి శ్రీపురం చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో యువకులు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ అజాగ్రత్తతో వాహనాలు నడపడంతో దేశవ్యాప్తంగా ప్రతి రోజుకు 3500 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మిగతా 2లో

# ఇక్కడే చదువుకొని ఇదే మైదానంలో పుట్ బాల్ ఆడిన సీఎం రేవంత్ రెడ్డి

- క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించే విధంగా సహకారం : ఎమ్మెల్యే మేఘా రెడ్డి
- వనపర్తి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి : రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి
- సిఎం.కప్ క్రీడల్లో భాగస్వాములు కావాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి
- క్రీడా మైదానంలో నేర్చుకొనే విషయాలు జీవిత నైపుణ్యాన్ని అందిస్తాయి : జిల్లా ఎస్పీ.సునీత రెడ్డి











**సూర్య, వనపర్తి ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుకొని, ఇదే మైదానంలో ఫుట్ బాల్ ఆడారని..ఇదే మైదానంలో ఆడుతున్న క్రీడాకారులు స్ఫూర్తిని పొందాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి సూచించారు. జనవరి, 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 2లో

## మంత్రి సుడిగాలి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)



ఆదేశించారు. అదేవిధంగా మక్తల్ పట్టణం లో 43 కోట్ల తో నిర్మిస్తున్న 150 పడకల ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనుల్లో నాణ్యతను పరిశీలించారు. పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు.పట్టణం లోని 16వ వార్డ్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు మంత్రి. రోడ్డు వెడల్పు నిర్మాణానికి కొంత అడ్డుగా ఉన్న తన ఇంటిని పడగొట్టాలని అధికారులకు సూచించారు. తను చిన్న తనంలో తిరుగాడిన వీధులను తానే సీసీరోడ్లు వేసి అభివృద్ధి చేయడం చాలా సంతోషంగా ఉందన్నా రు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న చిన్నారులతో, పెద్దవారితో ఆప్యాయంగా ముచ్చటించారు. 16వ వార్డ్ కు చెందిన స్వప్న అనే మహిళ ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించి ఇంటి నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చిన సందర్భంగా వారిని అభినందించారు. త్వరలో గృహప్రవేశం చేస్తే తాను తప్పకుండా వస్తానని వారికి భరోసాఅధికారులు తదితరులు పాల్గొన్నారు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

డ్రైనేజీలు, సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలు ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఉపాధి కల్పన దిశగా కేంద్రం ముందుకు వెళ్తుంది. మహాత్మా గాంధీ చివరి పలుకులు ఈ పథకం పేరులో ఉన్నాయి. మహాత్మా గాంధీకి. కాంగ్రెస్ అగ్ర నాయకతంలో ఉన్న నేతలకు ఎటువంటి బంధం లేదు. మహాత్మా గాంధీ కుటుంబ సభ్యులు కూడా వీళ్ళు కాదు. గాంధీ పేరు పెట్టుకొని రాజకీయ లబ్ధి. ఇప్పటికి పొందుతున్నారు. వికసిత్ భారత్ కాపీ కొట్టి రైసింగ్ తెలంగాణ అని రేవంత్ రెడ్డి పెట్టారు. గ్రామాల అభివృద్ధి జరుగుతేనే. రాష్ట్రా అభివృద్ధి. దేశ అభివృద్ది సాధ్యం. వికసిత్ భారత్ లక్ష్యంతో నరేంద్రమోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. కాంగ్రెస్ దుష్ప్రచారం ఏమాత్రం వాస్తవం లేదు. స్వచ్ భారత్ లో గాంధీ జీ ఫోటో ఉంటుంది. మహాత్మా గాంధీ కి బీజేపీ ఇచ్చే గౌరవం అది. కాంగ్రెస్ ఈ పథకాన్ని రాజకీయం చేయాలనే దుర్బుద్ధితో ఉంది. జూరాల ప్రాజెక్ట్ పైన ఆధారపడిన జిల్లా పాలమూరు. జూరాల ప్రాజెక్ట్ నిర్వహణ సరిగా లేక. జూరాల ఆయుష్షు తగ్గుతుంది. జూరాల ప్రాజెక్ట్ సేఫ్టీ కోసం బ్రిడ్జి నిర్మాణం చేయాలని, లేదంటే ప్రాజెక్ట్ కే ప్రమాదమని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. బ్రిడ్జి నిర్మాణం పైన ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, బలిగేరా శివారెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి ,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు : గండీడ్ సర్పంచ్ భగవంతు రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది అని గండీడ్ సర్పంచ్ భగవంతు రెడ్డి అన్నారు.శుక్రవారం ఇద్దరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గండీడ్ ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ గౌడ్,బాబ్రీ, వెంకటేష్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహాలకు నివాళులర్పించిన బాసు హనుమంతు నాయుడు



**గట్టు సూర్య న్యూస్ :** శుక్రవారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామంలో జీవన్న కొడుకు మోషన్న గుండెపోటుతో మరియు సల్కాపురం గ్రామంలో చాకలి సవరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొని ఇరువురి స్వగృహాలకు వెళ్లి,వారి యొక్క భౌతికకాయాలకు పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మిట్టదొడ్డి గ్రామంలోని మోషన్ కుటుంబ సభ్యులకు అంతక్రియల ఖర్చులకు నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట మిట్టదొడ్డి సర్పంచ్ శేఖర్, సల్కాపురం సర్పంచ్ తిమ్మప్ప, ఎస్.రాము నాయుడు ,నాగరాజు శెట్టి, ఆంజనేయులు, తిరుమల, సుధాకర్, సామెలు, రాజు, ప్రహ్లాద్, వెంకటేష్, వీరేష్, రాము, మోనేష్, అంజిబాబు, రాజు ,నరసింహులు, గోవిందు మరియు తదితరులు ఉన్నారు.

## యువకులు రోడ్డు నియమ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలి

(మొదటి పేజీ తరువాయి)



యువత రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ, తమ కుటుంబ సభ్యులు, పెద్దలు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని కోరారు. హెల్మెట్, సీటుబెల్ట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం అధికంగా ఉందని తెలిపారు. యువత రోడ్డు ప్రమాదాల్లో మరణించడం వల్ల కుటుంబాలు తీరని దుఃఖానికి గురవుతున్నాయని, ఇది సమాజానికి కూడా పెద్ద నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి లేదా మత్తు పదార్థాల ప్రభావంతో వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని తెలిపారు. మద్యం, మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని చెప్పారు. యువత నిషేధిత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షత ప్రయాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనం కొనుగోలు చేసినప్పుడే తప్పనిసరిగా హెల్మెట్ కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలకు సంబంధించి తనకు ఫోన్లు వస్తుంటాయని, వాటిని నివారించేందుకు యువకులు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా కాకుండా జీవితాలను కుటుంబ ఆర్థిక వ్యవస్థలను రోడ్డు ప్రమాదాలు తీవ్రంగా నాశనం చేస్తాయని తద్వారా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు సీటు బెల్టు ధరించి వాహనాలను నడపాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు ప్రజలకు ఉచితంగా హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి చిన్న బాలు, డి.ఎస్.పి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, ఆర్టీవో నెంబర్ ఎద్దుల గోపాల్ రెడ్డి, రవాణాశాఖ అధికారులు అనుప్ రెడ్డి, మధు పోలీసు అధికారులు సంబంధిత శాఖల అధికారులు, పాత్రికేయులు యువకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇక్కడే చదువుకొని ఇదే మైదానంలో ఫుట్ బాల్ ఆడిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్న సి.యం. కప్ రెండవ ఎడిషన్ క్రీడలకు సంబంధించి శుక్రవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం లో స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ క్రీడా జ్యోతిని వెలిగించి కొత్త బస్టాండ్ మీదుగా జరిగే ర్యాలీని ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతి పట్టుకొని ఉల్లాసంగా, క్రీడాకారులను ఉత్తేజపరుస్తూ పరుగెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన అన్నివసతులతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించే విధంగా సహకారం అందిస్తామని అన్నారు. క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చేందుకు పులి, జింక గురించి వివరించారు. జింక కంటే పులి తక్కువ వేగంతో పరిగెడుతుందని కానీ జింకను ఎలాగైనా పట్టుకోవాలనే పట్టుదలతో ఉంటుందని అదే జింక ఎక్కడ నేను దొరికిపోతానో అనే భయంతో పరిగెడుతూ పులికి దొరికిపోతుందన్నారు. క్రీడాకారులు సైతం గెలవాలి అనే ఏకైక సంకల్పంతో పోటీ పడాలని ఉద్బోధించారు. విద్యార్థులు ఇతరత్రా వ్యాపకాల మీద కాకుండా చదువు, క్రీడలపై మాత్రమే దృష్టి పెట్టాలని సూచించారు. వనపర్తి జిల్లాకు క్రీడాపర్తి అని సైతం పేరుందని, వనపర్తి జిల్లా నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు.వనపర్తి జిల్లాలో క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.సర్వే నెంబర్ 55లో 25 ఎకరాల స్థలంలో స్పోర్ట్స్ స్కూల్ కు కేటాయించడం జరిగిందని, హాకీ గ్రీన్ టర్ఫెట్, స్విమ్మింగ్ పూల్, క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. వనపర్తి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి : రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి : స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ...2032 లో భారత దేశానికి వచ్చే గోల్డ్‌కప్‌లలో ఒకటి వనపర్తి జిల్లా నుండి కొట్టి ఉండాలని ..వనపర్తి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షంచారు. గెలుపు ఓటముల మధ్య తేడా చాలా స్వల్పంగా ఉంటుందని, ఆ తేడాను అధిగమించిన వారు విజేతలుగా నిలుస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, గ్రామస్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసేందుకు సి.యం. కప్ గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో నిర్వహించి బాగా రాణించిన వారికి రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వెలికి తీసి అకాడమీలో చేర్పించి నైపుణ్య శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేసి అవసరమైన క్రీడా సామాగ్రి అందుబాటులో ఉంచే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు క్రీడలకు రాష్ట్రంలో 840 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

**సిఎం.కప్ క్రీడల్లో భాగస్వాములు కావాలి:కలెక్టర్ ఆదర్శ్ సురభి :** జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు సి.యం. కప్ ను గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సదవకాశాన్ని గ్రామీణ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సి.యం.కప్ క్రీడల్లో భాగస్వాములు కావాల్సిందిగా పిలుపునిచ్చారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని,ఓటమి నుంచే గెలుపు ఎలా సాధ్యమో నేర్చుకోవచ్చన్నారు.గత సి.యం.కప్ లో వనపర్తి క్రీడాకారులు రాణించి రన్నర్ గా నిలిచారని, ఈసారి విన్నర్ గా రావాలని తెలియజేశారు. పట్టణంలో బాడ్మింటన్ కోర్టు, జిమ్ తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు.

**క్రీడా మైదానంలో నేర్చుకొనే విషయాలు జీవిత నైపుణ్యాన్ని అందిస్తాయి:జిల్లా ఎస్పీ.సునీత రెడ్డి :** జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ నాలుగు గోడల మధ్య నేర్చుకునే పాఠాలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని కానీ క్రీడా మైదానంలో నేర్చుకొనే విషయాలు జీవితానికి కావాల్సిన నైపుణ్యం అందిస్తుందన్నారు. జీవితంలో వచ్చే అనేక చాలెంజ్ లను సులువుగా గెలిచే విధంగా క్రీడలు నేర్పిస్తాయని తెలియజేశారు.ఓటమి కూడా ఆటలో ఒక భాగమే అని దాని నుండి గుణపాఠాలు నేర్చుకొని విజయం సాధించాలని సూచించారు.వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి, డి.ఈ.ఓ అబ్దుల్ ఘని, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డీఎస్పీ వెంకటేశ్వర రావు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ పొలమోని కుమార్, పిడి లు, పి. ఈ టి లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి శివప్రసాద్ పర్యవేక్షణలో విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు



**సూర్య ఉండవల్లి న్యూస్ :** సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో హై స్కూల్ విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మనపాడు ఉన్నత పాఠశాలను విద్యార్థులకు ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ విభాగంలో హారిక అశ్వినికి ప్రథమ స్థానం జూనియర్ విభాగంలో రజియా హారిక సమయ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు మండల విద్యాధికారి శివప్రసాద్ తెలిపారు. ఈ పర్యవేక్షణలో ఆయా పాఠశాల లోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతిచెందిన చిన్నారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

### - ఐదువేల ఆర్థిక సాహయం అందజేసిన సర్పంచ్ పాల్త్యావత్ వాల్యానాయక్



**బాలానగర్ సూర్య : మండల** పరిధిలోని బిల్డింగ్ తండా గ్రామ పంచాయతీకి చెందిన రాత్లావత్ శ్రీను నాయక్ కుమార్తె సబిత 14 సం, అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బిల్డింగ్ తండా సర్పంచ్ పాల్తావత్ వాల్య నాయక్ శుక్రవారం మృతి చెందినచిన్నారి ఇంటికి చేరుకొని వారి కుటుంబానికి ప్రాగడ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చి మృతురాలి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాల్యానాయక్ మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థిస్తున్నానని చిన్నారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ వాల్యా నాయక్ ఓ ప్రకటన లో తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**వంగూరు సూర్య న్యూస్.** మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం టిఎస్ యుటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి మురళీ మోహనాచారిచే ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతము చేయడానికి ఉపాధ్యాయులు అంకితభావంతోపనిచేయాలని అన్నారు.టీఎస్ యుటిఎఫ్ డైరీ ఉపాధ్యాయులకు అన్ని రకాల జీవోలు సర్వీస్ నిబంధనలు తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని అందుకుగాను ఉపాధ్యాయులందరు యూటీఎఫ్ డైరీని చదివితే జీవోలపై మంచి అవగాహన పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఏ చిన్నయ్య కె. లింగమయ్య జీహెచ్ఎం అరుణశ్రీ మండల అధ్యక్షులు ఈ. జంగయ్య ప్రధాన కార్యదర్శి యస్ మల్లేష్ గౌరవ అధ్యక్షులు కె. వెంకన్న జిల్లా నాయకులు కె.సత్యనారాయణ కె.గోవర్ధన్ పుల్లయ్య బి. జంగయ్యమండలఉపాధ్యక్షులు కె. రవీందర్ వై.దీప కోశాధికారి కె. తిరుపతి కార్యదర్శులు రాజేశ్వర్ గౌడ్ అనితా మున్నీరుఫాష మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఉప సర్పంచ్ కొండలు విరాళం



**వెల్దండ సూర్యన్యూస్:** మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీ శివాలయం ఆంజనేయస్వామి ఆలయల నిర్మాణానికి. శుక్రవారం గ్రామ ఉప సర్పంచ్ చేర్క. కొండలు. 51.516. రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో. సర్పంచ్ శ్రీనివాసులు. ఆలయ కమిటీ సభ్యులు. ప్రభాకర్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. వీరారెడ్డి. రాజేందర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్. చంద్రమౌళి చారి. డీలర్ మైసయ్య. శశిధర్. విజేందర్ చారి. బిక్షపతి చారి. యాదయ్య. సందీప్. గౌరీ శంకర్. నరసింహ. సందీప్. లాలయ్య. రమేష్. బాలయ్య. జంగయ్య . వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్‌ను వితరణ



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోని పలకపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు ఆ గ్రామ వాసి ఎడ్ల ఆనంద్ గౌడ్ పాఠశాలకు శుక్రవారం వాటర్ ప్యూరిఫైయర్ ను వితరణ చేశారు. పాఠశాలకు విచ్చేసిన మండల విద్యాధికారి జీవన్ కుమార్ చే దీనిని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ శుద్ధమైన నీరును విద్యార్థులకు అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. గ్రామంలో పాఠశాల అభివృద్ధికి దాతలు అందజేసిన సహకారాన్ని పాఠశాలప్రధానోపాధ్యాయురాలు ప్రమీల మండల విద్యాధికారికి తెలియజేశారు. దాతలు అందజేసిన సహకారానికి మండల విద్యాధికారి వారిని అభినందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేసి తల్లిదండ్రుల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశా ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ పాఠశాల టీచర్స్ సుమిత్ర భాయి, శేఖర్ ముదిరాజ్, సాయి జ్యోతి, విజయ్ కుమార్, జగన్ మండల వనరుల సిబ్బంది రఘునాథ్ రెడ్డి, స్వాతి, పూజిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గండేడ్ మేజర్ న్యూస్:** టీజీ మార్కుఫేడ్, ఎన్.సి.సి.ఎఫ్ ఆధ్వర్యంలో గండీడ్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, గండీడ్ సర్పంచు భగవంతు రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన కంది పంటను ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకొని మోసపోవద్దని, ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని అమ్ముకోవాలని అన్నారు. ప్రభుత్వం క్వింటాల్ కు 8 వేల రూపాయల మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మనారాయణ, సొసైటీ సీఈవో ఆశన్న, కప్లాపూర్ సర్పంచ్ లక్ష్మరెడ్డి, మాజీ ఎంపిటిసి బాలయ్య,గండీడ్ ఉప సర్పంచు గుముడాల చెన్నయ్య, మాజీ సర్పంచ్ ఉషన్న,నాయకులు అనంతయ్య,వెంకటేష్,బాబ్రీ, సాయి తేజ రెడ్డి,రఘు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి బెషరతుగా క్షమాపణ చెప్పాలి

### - బిఆర్ఎస్వీ పియు అధ్యక్షులు గడ్డం భరత్ బాబు



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** ఉద్యోగ నోటిఫికేషన్ లను జాబ్ క్యాలెండర్ను ఇవ్వాలని శాంతియుతంగా నిరసన చేస్తున్న నిరుద్యోగ యువతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాఠీచార్జ్ చేయించడం దౌర్భాగ్యమైన చర్య అని బిఆర్ఎస్వి పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు గడ్డం భరత్ బాబు అన్నారు. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ మెయిన్ గేట్ ముందు బిఅట్ఎస్వి నాయకులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గడ్డం భరత్ బాబు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి అధికారంలోకీ వచ్చి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు.ఆనాడు ఓట్ల కోసం రాహుల్ గాంధీని అశోక్ నగర్ కు తీసుకువచ్చి నిరుద్యోగ అభ్యర్థులకు మాయమాటలు చెప్పించి వారి ఓట్లతో గెలిచిన మీరు నిరుద్యోగులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ఇప్పటికైనా జాబ్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్న నిరుద్యోగులపై పోలీసులు లాఠీ చాట్ చేయడం అమానుషమైన చర్య అని అన్నారు.ఓట్లడిగేటప్పుడేమో నిరుద్యోగులపై కపట ప్రేమచూపించి వారి ఓట్లను దండుకొని ఉద్యోగాలన్న నిరుద్యోగులపై లాఠీఛార్జ్‌లు చేయిస్తూ నిరుద్యోగుల రక్తపుటేరులతో రేవంత్ రెడ్డి ఆనందం పొందుతున్నారని అన్నారు. గురువారం అశోక్ నగర్ లో పోలీసుల లాఠీ ఛార్జ్ ల్లో గాయలైన నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని,వెంటనే ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేయాలనీ తెలిపారు.రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు నిరుద్యోగుల పక్షన బిఆర్ఎస్వి పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ నాయకులు ఆంజనేయులు, పవన్ కుమార్,రాణా ప్రతాప్, పవన్, మహేష్, భరత్, శ్రీను, ముకుంద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీని తనిఖీ చేసిన ఎంపీడీవో





**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని దేవదారికుంట తాండ గ్రామపంచాయతీని మండల ఎంపీఓ వెంకటేష్ శుక్రవారం తనిఖీ నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మునావత్ మంగమ్మ రతన్ సింగ్, ఉప సర్పంచ్ మంగమ్మ చంద్రు ఎంపీ ఓను శాలువాతో సన్మానం చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ లో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్లు (ఎంపీడబ్ల్యూఎస్) గ్రామ పంచాయతీలలో పనిచేసే బహుళ ప్రయోజన కార్మికులు, వీరు పరిశుభ్రత, పారిశుధ్యం, పచ్చదనం, గ్రామ అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో సహాయం చేస్తూ ఉంటారని, వీరికి ప్రభుత్వాలు జీతాలు విడుదల చేస్తాయిని మీరు తమ విధుల్లో భాగంగ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు కోసం మొదటి సారిగా తీర్మానాలపై సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ తో నోట్ ఫైల్ అప్రోల్ చేయిస్తున్న గ్రామ కార్యదర్శి చందర్, నాయకులు రతన్ సింగ్, చంద్రు, మల్టీపర్పస్ వర్కర్లను హరి, హుస్సేన్, మల్లమ్మ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేస్తాం

### - మున్సిపాలిటీలో ప్రతి వార్డులలో సమస్యలు
### - నిధుల విడుదలలో చెలిమిల్లకు తీవ్ర అన్యాయం
### - బిజెపి పట్టణ అధ్యక్షుడు క్రాంతి కుమార్ నాయుడు



**పెబ్బేరు. సూర్య న్యూస్ :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు గెలిచి పెబ్బేరు మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేస్తాం అని బీజేపీ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌని వేమారెడ్డి. పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్ నాయుడు అన్నారు. శుక్రవారం. ప్రెస్ క్లబ్లో బిజెపి పట్టణ అధ్యక్షుడు. క్రాంతి కుమార్ నాయుడు. ఆధ్వర్యంలో. ప్రెస్ మీట్లో వారు మాట్లాడారు. పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో గత కొద్ది రోజులుగా బీజేపీ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ లో వార్డు వార్డు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని, వారి సమస్యలను పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని వారిలో సామాజిక స్పృహను నింపుతున్నరామని అన్నారు. బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు ఉన్న వార్డుల్లో వారు సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. మంచినీరు, డ్రైనేజీ సమస్యలే ప్రధానంగా పెల్లబికుతున్నాయని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను తామే ఇస్తున్నామని అధికార, ప్రతిపక్ష పార్టీలు గొప్పలు చెప్పుకున్నారు తప్ప.. నిధులను సక్రమ మార్గంలో ఖర్చు పెట్టలేదని గుర్తు చేశారు. పెబ్బేర్ లో ఉన్న కొన్ని వార్డుల్లో బీజేపీ బలంగా ఉందని.. కాంగ్రెస్ పార్టీ నాయకులు నిధులు రాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. వారు ఇచ్చే నిధులు కూడా పేపర్లకే పరిమితం అవుతున్నాయని.. ఎక్కడ కూడా పనులు పూర్తి స్థాయిలో చేయలేదని, ప్రధానమైన వనపర్తి రోడ్డు పనుల్లో కూడా చాలా అవకతవకలు ఉన్నాయని ఫైర్ అయ్యారు. పెబ్బేరు మున్సిపాలిటీలో చెలిమిల్లను కలిపి అభివృద్ధికి నోచుకోకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే మేఘా రెడ్డి విడుదల చేయించిన నిధుల్లో చెలిమిల్ల గ్రామానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎవరైనా చనిపోతే పూడ్చేందుకు శ్మశాన వాటిక లేక అంతిమ యాత్రకు ప్రజలు కష్టాలపాలవుతున్నారని అన్నారు. పెబ్బేరు పట్టణంలోని అన్ని ఆలయాల అభివృద్ధి పనులకు పుట్టినరోజు కానుకలుగా ఎస్డీఎఫ్ నిధుల నుంచి నిధులు ఇచ్చిన ఎమ్మెల్యేకు, చెలిమిల్ల ఆలయాలకు, శ్మశానవాటికకు నిధులు ఇవ్వాలని చెలిమిళ్ళ కాంగ్రెస్ నాయకులకు గుర్తుకులేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌని హేమా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగా గౌడ్, నాయకులు కంచ ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీకాంత్, శివనారాయణ, సర్వేశ్వర్, రఘు, రవితేజ, శివ పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం





**చిన్నచింతకుంట సూర్య న్యూస్:** మండలపరిధిలోని లాల్‌కోట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలుగు ఉర్దూ మీడియం పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో నూతనముగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కె గోపాల్ ఉపసర్పంచ్ రవి కుమార్ వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి మురళి కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్, ఉప సర్పంచ్ రవికుమార్, ఉన్నత పాఠశాల ఏఏపిసి చైర్మన్ అరుణ, ప్రాథమిక పాఠశాల ఏఏపిసి చైర్మన్ లక్ష్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గంగయ్య. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయురాలు మహిమున జరీన్, సిఆర్‌పి విజయసింహ పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్ రావు శ్రీనివాసులు పద్మజ జయలక్ష్మ సావిత్రి సుజాతమ్మ రాఘవేందర్ సుమన లక్ష్మ సూర్యకల పద్మలత ఇతర ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## అక్షరాభ్యాస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**కోడేరు, సూర్యన్యూస్:** మండలకేంద్రంలో గల గ్లోబల్ అక్షరాభ్యాస్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గోదాదేవి, హరిదాసులు మరియు రైతుల వేషధారణలో చూడముచ్చటగా అలరించారు. సంక్రాంతి పండగ అగుపించేలా భోగి మంటలు మరియు రంగవల్లులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కరుణాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీనగారాల గ్రామంలో నూతన అంగన్వాడి భవనానికి భూమి పూజ



**దేవరకద్ర సూర్యన్యూస్:** దేవరకద్ర మండల పరిధిలోని జినగారాల గ్రామంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయిలు. వారి ఆధ్వర్యంలో నూతన అంగన్వాడి భవనానికి భూమి పూజ చేసి. ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామం. అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని.దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ మధుసూదన్ రెడ్డి. మన కోసం ప్రజల కోసం పని చేస్తున్నారని. గ్రామంలోని ఏ సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటున్నారని. వారు తెలిపారు. తొందరలోనే బసు. సౌకర్యం. కూడా. ఏర్పాట్ చేస్తున్నారని మన గ్రామానికి బసు వొస్తుంది అని ప్రజలకు. ప్రయాణీకులకు. చాలా ఇబ్బంది హుండీ అని వారు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.యాదగిరి.రెడ్డి.వర్డ్ మెంబర్లు.గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా : సర్పంచ్ పట్నం సంధ్య బంగారు



**సూర్య న్యూస్ మిడ్జిల్ :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని మల్లాపూర్ గ్రామ సర్పంచ్ పట్నం సంధ్య బంగారు అన్నారు. గురువారం ఉప సర్పంచ్ అంజిరెడ్డితో కలిసి గ్రామంలో పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. గ్రామంలోని రహదారులను, మురుగు కాలువలను చెత్త చేదారాలను శుభ్రపరిచారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శేఖర్ యాదవ్, వార్డు సభ్యులు ప్రభావతి, రామచంద్రారెడ్డి, రవీందర్, నాయకులు దశరథ చారి, పర్వతాలు యాదవ్, బాలరాజు గౌడ్, శేఖర్ బీమాజీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన దుప్పల్లి గ్రామ సర్పంచ్ సుజాత నాగరాజు యాదవ్



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7వ తారీఖు నుండి 17 వ తారీఖు వరకు సీఎం కప్ 2026 కు సంబందించి విద్యార్థులు క్రీడా రంగంలో నైపుణ్యాన్ని సాధించాలని ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది అందులో భాగంగా దుప్పల్లి గ్రామంలో నేడు జెడ్పిహెచ్ఎస్ మరియు ఎంపీపీఎస్ స్కూల్ విద్యార్థులు మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని ర్యాలీ విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, శ్రీశ్రీ కురుమూర్తిరాయ లిఫ్ట్ చెర్మెన్ మల్లేపల్లి రాజవర్ధన్ రెడ్డి, ప్రెసిడెంట్ నజీర్, దుప్పల్లి గ్రామ క్రీడాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మామిళ్ళపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు బీసీ సంఘం ఘన సన్మానం

### - జనరల్ స్థానంలో బీసీ అభ్యర్థి ముకురాల మోహన్ గౌడ్ గెలుపు గర్వకారణం : జిల్లా బీసీ నాయకులు




**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానంలో సర్పంచిగా ఎన్నికైన బీసీ సామాజిక వర్గానికి చెందిన ముకురాల మోహన్ గౌడ్‌ను, అలాగే మాల సామాజిక వర్గానికి చెందిన ఉపసర్పంచిగా ఎన్నికైన పానం సైదులును నాగర్ కర్నూల్ జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని బీసీ--ఎస్సీ--ఎస్టీ జిల్లా కన్వీనర్ పెబ్బేటి నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కొరటికల్ మాజీ సర్పంచ్ ముకురాల నాగయ్య గౌడ్, దాసర్లపల్లి మాజీ సర్పంచ్ కుందేటి ఎల్లయ్య, గువ్వలోనిపల్లి మాజీ సర్పంచ్ కాశన్న, తాజా ఉప్పర్‌పల్లి ఉపసర్పంచ్ శ్రీనివాసులు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలిచంద్రు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ, జనరల్ స్థానంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి సర్పంచిగా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఇది బీసీ వర్గాల రాజకీయ చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని వారు సూచించారు.ఈ సన్మాన కార్యక్రమంలో శ్రీ లక్ష్మనరసింహా దేవస్థానం డైరెక్టర్ చలమల గణేష్ గౌడ్, వార్డు సభ్యులు చలమల రామస్వామి గౌడ్, చలమల రాధ, సాయిని అలివేల, దుడ్డు శేకర్ యాదవ్, శీలం లింగమయ్య, కడారి బాలనాగయ్యలతో పాటు గ్రామ పెద్దలు బాల్ రావు, అర్జున్ రావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య : ప్రిన్సిపల్ బగవేణి నరసింహులు

### - సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా
### - సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి



**కోడేరు, సూర్య న్యూస్:** ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రిన్సిపల్ భగవేని నరసింహులు అన్నారు. శుక్రవారం కోడేరు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీజీపీఎస్సీ ద్వారా నియామకమైన అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే నాణ్యమైన విద్య అందిస్తున్నామని ఎక్కడ రాజీ లేకుండా కఠోర శ్రమతో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని ప్రిన్సిపల్ భగవేని నరసింహులు తెలిపారు. పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నూటికి నూరు శాతం అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు ఎల్లవేళలా కృషి చేస్తున్నామని అందుకుగాను కళాశాలలో నెలకొన్న కొన్ని మైనర్ సమస్యలను తమ వంతుగా పరిష్కరించాలని ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డిని కోరారు. గత కొన్నాళ్లుగా ఫిల్టర్ వాటర్ ట్యాంక్ పనిచేయడం లేదని సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో విద్యార్థులు త్రాగునీటికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారు సూచించారు. అలాగే కళాశాల కాంపౌండ్ పక్కగుండా మురుగునీరు పారు తోందని ఇట్టి సమస్యని పరిష్కరించాలని ప్రిన్సిపల్ భగవేని నరసింహులు కోరారు. దీంతో సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తొందర లోనే పాఠశాల పక్కగుండ ప్రవహించే మురుగునీటిని పక్కకు మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా జూనియర్ కళాశాలలో నెలకొన్న పలు సమస్యలను సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి దృష్టికి ప్రిన్సిపల్ భగవేని నరసింహులు తీసుకువచ్చారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందిస్తూ తొందరలోనే కళాశాలలో నెలకొన్న పలు సమస్యలను నా వంతుగా నేను పరిష్కరించి విద్యార్థుల ఇబ్బందులను తొలగిస్తాను అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లో నే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులకు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి సూచించారు. కళాశాల ఇబ్బందులను తొలగించేందుకు సత్వర చర్యలు చేపడతానని సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచి నాణ్యమైన విద్య పొంది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మండల కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలనీ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు మరియు అధ్యాపక బృందం సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డిని మరియు ఉప సర్పంచ్ మాసయ్యను మరియు వార్డు మెంబర్లను శాలువాలతో సత్కరించారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎంసీ తాండ సర్పంచ్ నిరంజన్





**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తానని ఎంసీ తండా సర్పంచ్ నిరంజన్ అన్నారు. శుక్రవారం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. స్మశాన వాటిక వెళ్ళడానికి అడ్డంకి గా మారిన ముళ్ళ పొదలను, పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగించి చదును చేయించారు. గ్రామంలో మంచినీటి సమస్య నివారణకు చర్యలు చేపట్టారు. పగిలిన వాటర్ పైప్లైన్ ను మరమ్మత్ చేయించారు. నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య పనులు, విద్యుత్ దీపాల ఏర్పాటుకు పూనుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. రాజకీయాలకు అధికంగా గ్రామాభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్యోతి,గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక, సురేష్, వసంత్ శ్రీశైలం, లింగం, శంకర్, రవి పాల్గొన్నారు.

# అజ్జకొల్లు చెరువులో చేప పిల్లలను వదిలిన సర్పంచ్ కరగట్ల మల్లేష్



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో మత్స్యకారుల సంక్షమ ప్రభావంగా ముదిరాజ్ లకు ఉపాధి కల్పించేందుకు జీవనోపాధిని కల్పించేందుకు నాణ్యమైన ఉచితంగా చేప పిల్లలను బెండలమ్మ చెరువు లో 186000 చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది .సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపత్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి , బి ఆర్ ఎస్ బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి ,మరియు పార్టీ మాజీ అధ్యక్షులు చింతకాయల శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు బోయ శ్రీను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు బి ఆర్ ఎస్ పార్టీ వార్డ్ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమూర్తి, బ్రహ్మయ్య జూరాల రాములు, మిద్దె వెంకటేష్, నాయకులు మరియు ముదిరాజ్ మత్స్యకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీతో యంత్ర పరికరాలు : వ్యవసాయ అధికారి అరవింద్



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 26 కింద యంత్ర పరికరాలు అనగా బ్యాటరీ పంపు, పెట్రోలు స్ప్రే పంపు, రోటవేటర్లు, కల్టివేటర్లు, విత్తనాల గొర్రు, పవర్ టిల్లరు మొదలగు యంత్ర పరికరాలు సబ్సిడీ కింద వ్యవసాయ శాఖలో అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారి అరవింద్ తెలిపారు.అమరచింత మరియు ఆత్మకూర్ మండలాల పరిధిలో కావలసిన రైతులు అప్లికేషన్ ఫామ్, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఎకౌంటు జిరాక్సులు సమర్పించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు



**గోపాలపేట సూర్య :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎంటి విజయ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు 21 మంది విద్యార్థులు ముగ్గులు వేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు చెన్న పద్మ వీరమణి ప్రవీణ షబానా లక్ష్మ సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్ ఓట్లకొస్తే చీపురుతో కొట్టండి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్ వచ్చే స్థానికఎన్నికల్లో ఓట్లకొస్తే చీపురుతో కొట్టండని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆరోపించారు.శుక్రవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్,కార్యదర్శి ఉందేకోటి వెంకటేష్ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపాలిటీ 15వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వార్డు ప్రచారానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ...గత శాసనసభ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక హామీని కూడా నెరవేర్చలేదన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగడానికి వస్తే హామీలు అమలు చేయకుండా ఏ ముఖంతో వచ్చారని చీపురు పట్టుకుని తరిమికొట్టాలన్నారు. వనపర్తిలో రెండు వర్గాలుగా ఉన్న కాంగ్రెస్ డిసిసి ప్రెసిడెంట్ ఎన్నికతో మూడు ముక్కలాటగా తయారైందని, నిత్యం విమర్శలతో వనపర్తి పట్టణ అభివృద్ధిని మరుగున పడేసారని పేర్కొన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ప్రచారంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు.సుమిత్రమ్మ,సీతారాములు,పట్టణ మాజీ అధ్యక్షులు బచ్చు రాము,పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, ఉపాధ్యక్షులు ఉందే కోటి అంజి,శ్రీకాంత్,పవన్,చందు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందించాలి : సర్పంచ్ కుమ్మరి లక్ష్మతిప్పన్న



**మల్దకల్ సూర్య న్యూస్:** పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించిన సర్పంచ్ కుమ్మరి లక్ష్మ తిప్పన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను శుక్రవారం గ్రామ సర్పంచ్, గ్రామ నాయకులతో కలిసి కుమ్మరి లక్ష్మ తిప్పన్న సందర్శించారు. పాఠశాల నందు తరగతి గదులను భోజనశాల గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ... బడికి బోర్డు పెట్టాలని సర్పంచును కోరడం జరిగింది. అనంతరం సర్పంచ్ కుమ్మరి లక్ష్మ మాట్లాడుతూ... బడికి సంబంధించిన మరమతులని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. బోర్డును కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపిటిసి పోలీస్ తిమ్మప్ప, గ్రామ అధ్యక్షుడు రవీందర్, నాయకులు కాటంరాయుడు, తిమ్మప్ప, హనుమన్న, సవారన్న పాల్గొన్నారు.

## కె.జి.బి.విని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

### - మధ్యాహ్న భోజనం మెనూ తప్పకుండా పాటించాలని అధికారులకు ఆదేశం





**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ఏనుగొండలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో పిల్లలకు కల్పిస్తున్న వసతులు, బోధనా, భోజన నాణ్యత, తదితర అంశాలపై విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సెలవుల సమయంలో ఆట పాటలతో పాటు మంచి అలవాట్లు అలవరచుకోవాలని, తల్లిదండ్రుల మాట వినాలని, చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యార్థినులకు సూచించారు. ఈ సందర్భంగా పిల్లలకు గణితం, సైన్స్, తదితర బోధన విషయాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తదనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్, పప్పులో ఆకుకూరలు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. వంట సిబ్బంది ఇచ్చిన వివరణకు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ మధ్యాహ్న భోజనం మెనూ తప్పకుండా పాటించాలని, లేని పక్షంలో చర్యలు పప్పవని హెచ్చరించారు. అనంతరం స్టోర్ రూమ్, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేశారు. అక్కడే ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడిన కలెక్టర్, సంక్రాంతి సెలవుల్లో పిల్లలతో సమయం గడపాలని, వారి అలవాట్లను గమనిస్తూ మంచి సూచనలు ఇవ్వాలని సూచించారు. కేజీబీవీలో విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన తల్లిదండ్రులు, తమ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, అన్ని సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు.

## అథ్లెటిక్ పోటీలో పీయూ విజేతగా నిలవాలి - వీసీ శ్రీనివాస్



**పాలమూరు యూనివర్సిటీ క్రీడా విభాగం సూర్య న్యూస్ :** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేటువంటి సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ కర్ణాటకలో ఈనెల 12 నుంచి 16 వరకు జరిగే ఆల్ ఇండియా అథ్లెటిక్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ అథ్లెటిక్ స్త్రీ, పురుషుల క్రీడాకారులు శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ ఎంపికైన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి వారికి ట్రాక్ షూట్ మరియు టీం యూనిఫాంలో అందజేసి క్రీడల్లో మంచి నైపుణ్యాలు సాధించి పాలమూరు యూనివర్సిటీకి ఒక గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు మాట్లాడుతూ ,క్రీడాకారులకు అవసరమైన క్రీడా సదుపాయాలను కల్పిస్తామని అదేవిధంగా క్రీడాకారులు కూడా మంచి ప్రతిభతో విజయం సాధించాలని ఆకాంక్షంచారు. అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఎన్ చంద్ర కిరణ్ ,యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు, కోచ్ భాను ప్రకాష్ వైసాగర్‌లతో ఎంపికైన క్రీడాకారులు వై శ్రీనివాస్, రామాంజనేయులు, కే శివ, సాయికిరణ్ మరియు ఎన్ నికితలు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ కాలచక్ర మహా యాగంలో పాల్గొన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షరాలు డికే అరుణ





**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణా జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో పదిహేను రోజుల పాటు జరిగే 88వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవములో శుక్రవారం మధ్యాహ్నం మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. విశ్వశాంతి మహా యజ్ఞానికి తనవంతుగా ఆర్థిక సహాయంస్వామి శ్రీకృష్ణ జ్యోతి స్వరూపనందకి ఒక లక్ష రూపాయలను ధర్మ కార్యానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణమ్మ దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు భగవంతుడి ఆశీస్సులు కలగాలని భగవంతుని స్వామివారు ప్రార్థించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితులు మంత్రాల మధ్య మహా హోమం నిర్వహించారు. పాడిపంటలు సంవృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎంపీ డీకే అరుణ భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి

### - మామిళ్ళపల్లి సర్పంచ్ మోకురాల మోహన్ గౌడ్

### - సమావేశం అయినా తొలి పాలకమండలి



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో ఇటీవల ఎన్నికైన గ్రామ సర్పంచ్ మోకురాల మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో తొలి గ్రామసభ సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం అత్యంత కీలకమని, గ్రామంలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ గారి దృష్టికి మరియు ప్రభుత్వానికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో ప్రధానంగా చెరువు కట్టపై పెరిగిన కంప చెట్లను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించాలని గ్రామసభలో తీర్మానం చేశారు. అలాగే గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, నూతన విద్యుత్ స్తంభాలు మరియు వీధి లైట్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తొలి గ్రామసభను విజయవంతం చేయడంతో గ్రామాభివృద్ధి పట్ల నూతన పాలకమండలి సంకల్పం స్పష్టంగా కనిపించిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ పానం సైదులు, వార్డు సభ్యులు చలమల రామస్వామి గౌడ్, చలమల రాధా, శీలం లింగమయ్య, సాయిని అలివేల, కడారి బాలనాగయ్య, దుడ్డు శేఖర్ యాదవ్, శ్రీ లక్ష్మనరసింహ దేవస్థానం డైరెక్టర్ చలమల గణేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, ఏఈఓ మహేష్, స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులు కంభపాటి శంకర్, హనుమంతు,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మారోజు ఉమాపతి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ దుడ్డు పద్మ, ఆశ కార్యకర్త జరుపటి శైలజ, గ్రామ మహిళా సమైక్య బుక్ కీపర్ శ్రీపతిరావు, మహిళా సమైక్య పెద్ద లీడర్లు ఉడతల ముత్యాలమ్మ, రేవతమ్మ, గ్రామ పెద్దలు బాలరావు, అర్జున్ రావు, కాంగ్రెస్ యువ నాయకులు జరుపటి సుదర్శన్, దుడ్డు శ్రీకాంత్ యాదవ్, జరుపటి శంకర్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
10 జనవరి 2026

# లీకేజీలతో రోడ్డుపాలవుతున్న శుద్ధ జలం

## మిషన్ భగీరథపై అధికారుల నిర్లక్ష్యం



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రం నుంచి పెద్ద కార్పాములకు వెళ్లే ప్రధాన రహదారిలో మిషన్ భగీరథ గేట్ వాల్ వద్ద ఏర్పడిన లీకేజీ కారణంగా శుద్ధ జలం రోజూ రహదారులపై వృథగా పారుతోంది. తాగునీటి కొరతతో గ్రామాలు అల్లాడుతున్న ఈ రోజుల్లో ఇలా నీరు వృథ అవుతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీలు ఈ ప్రాంతంలో నిత్య దృశ్యంగా మారినా సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా, విన్నవించినా తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టడం తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆరోపిస్తున్నారు. లీకేజీ ఉన్న చోటక్కడే పైపులను మార్చి శాశ్వత పరిష్కారం చూపకుండా, పాత పైపులతో కాలం గడిపితే సమస్య మరింత తీవ్రమవుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఒకవైపు గ్రామాల్లో నీటి సరఫరా సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే, మరోవైపు శుద్ధ జలం రహదారులపై వృథ అవడం పాలన వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లీకేజీ ప్రాంతాన్ని వెంటనే పరిశీలించి, కొత్త పైపులైన్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపించాలని పెద్దకొత్తపల్లి మండల ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

**- ఉప్పునుంతల సర్పంచ్ చింతగల శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి**



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప్పునుంతల సర్పంచి చింతగల శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి అన్నారు. ఉప్పునుంతల మండల కేంద్రంలోని మహాసముద్రం చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చేప పిల్లలను చెరువులో వదిలే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతగల శ్రీనివాసులు, కట్ట అనంత రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకార కుటుంబాలకు స్థిర ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వం పలు సంక్షమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. చేపల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతగల శ్రీనివాసులు, గ్రామ ఉపసర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్య, ముదిరాజ్ పెద్దలు పెబ్బేటి నిరంజన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేడమోని భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ శేఖర్ గౌడ్, ముదిరాజ్ కుటుంబ సభ్యులు మేడమోని శ్రీనివాసులు, మేడమోని బక్కయ్య, చానమోని నారయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, వార్డు మెంబర్స్ మేడమోని మల్లేష్, కళమ్మ తిరుపతయ్యతో పాటు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవులు ఇంటి బాట పట్టిన గురుకుల విద్యార్థులు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల విద్యార్థులు. సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో విద్యార్థులు ఆనందంగా ఇంటి బాట పట్టారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని సామాజిక సంక్షమ నివాస గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సంక్రాంతి సెలవులకు తమ తల్లిదండ్రులతో కలిసి స్వగ్రామాలకు బయలుదేరారు. బ్యాగులు చేతబట్టి, చిరునవ్వులతో గురుకులం నుంచి బయటకు వెళ్లిన విద్యార్థులతో పాఠశాల ప్రాంగణం పండుగ సందడిని తలపించింది. తల్లిదండ్రులు వచ్చిన విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఇంటి బాట పట్టగా, ఇంకా రాని తల్లిదండ్రుల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు హాస్టల్ ప్రాంగణంలో కనిపించారు. వారి ఎదురుచూపులతో గురుకులంలో ప్రత్యేకమైన పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులను తీసుకెళ్లేందుకు వచ్చిన తల్లిదండ్రులతో పాఠశాల పరిసరాలు కిటకిటలాడాయి. పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలనే ఉత్సాహం విద్యార్థుల మాటల్లో, ముఖాల్లో స్పష్టంగా కనిపించింది. సెలవుల అనంతరం మళ్లీ చదువుల్లో తలమునకలయ్యే విద్యార్థులకు ఈ పండుగ విరామం మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్న భావన వ్యక్తమైంది.

# రాజ్యాధికార సాధనే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు టైగర్ రాజు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో నిర్వహించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశాన్ని మండల అధ్యక్షుడు ఎత్తం పరశురాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు టైగర్ రాజు, జాతీయ ఉపాధ్యక్షుడు మంద నరసింహ, కొల్లాపూర్ నియోజకవర్గ బాధ్యుడు రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు టైగర్ రాజు మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అలాగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండా దిమ్మెల నిర్మాణాన్ని పూర్తి చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాదిగలు ఇకనుంచి హక్కులు, ఆత్మగౌరవం, రాజ్యాధికారం కోసం మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీలలో పనిచేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో కొనసాగడం కుదరదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలో పని చేసే వారికి సమితిలో చోటు లేదని తేల్చిచెప్పారు. ఇకపై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పూర్తిగా రాజ్యాధికార సాధన దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి కార్యకర్త ఆ దిశగా ఆలోచనా విధానాన్ని అలవర్చుకుని ఆచరణలో పెట్టాలని సూచించారు. జాతీయ ఉపాధ్యక్షుడు మంద నరసింహ మాట్లాడుతూ, మాదిగలు శాసనసభలు, పార్లమెంటుల్లో అడుగుపెట్టే లక్ష్యంతో సమితిలో పనిచేయాలన్నారు. ముప్పై సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ద్వారా మాదిగలు, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేలా ఉద్యమం సాగిందని, దాని ఫలితాలు నేడు మాదిగ విద్యార్థులకు అందుతున్నాయని తెలిపారు. రాజకీయ పార్టీలలో పనిచేసే వారిని సమితిలో కొనసాగించేది లేదని మరోసారి స్పష్టం చేశారు. అనంతరం జనులబోడులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఎల్ల స్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే నారాయణపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నికైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బాలు, మసాలాలను సన్మానించారు. ఈ సమావేశంలో నల్లవాల పరశురాముడు, జిల్లా అధికార ప్రతినిధి చర్లపాటి రాజమౌళి, ఉపాధ్యక్షుడు కర్తల అర్జున్, కొల్లాపూర్ నియోజకవర్గ బాధ్యుడు రాములు, మరికల్ నాయకుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ యూత్ జిల్లా అధ్యక్షులు నేనావత్ వెంకటేష్





**లింగాల, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యువజన జిల్లా అధ్యక్షులుగా మండల కేంద్రమైన లింగాలకు చెందిన నేనావత్ వెంకటేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఏఐబిఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో నేనావత్ వెంకటేష్ కు ఏఐబిఎస్ఎస్ జిల్లా యువజన అధ్యక్షులుగా నియామకపు పత్రాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ సభవత్ రాములు నాయక్ అందజేశారు. అంతకుముందు లింగాల మేజర్ గ్రామపంచాయతీ ఆరవ వార్డు సభ్యులుగా ఎన్నికైన నేనావత్ వెంకటేష్ నాయక్ ను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ అధ్యక్షులు నేనావత్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు అందజేయడానికి ఏఐబిఎస్ఎస్ నిర్వహించే కార్యక్రమాలలో యువతను భాగస్వాములు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన బాధ్యతలో సక్రమంగా నిర్వర్తిస్తూ బంజారాల అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తానని అన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో బంజారా జాతి హక్కుల పరిరక్షణకు పాటుపడతానని అన్నారు. జిల్లా యూత్ అధ్యక్షులుగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాత్రావత్ బాలు నాయక్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జీలుగుపల్లి సర్పంచ్ రవీందర్ నాయక్, లింగాల మండల అధ్యక్షులు బానావత్ చంద్రశేఖర్, అచ్చంపేట మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా కృషి - సర్పంచు నడింపల్లి మహేశ్వర్ రెడ్డి



**కోడేరు, సూర్య న్యూస్:** పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కే. రాఘవేందర్ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డిని సాదరంగా పాఠశాలకు ఆహ్వానించారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను పాఠశాల ప్రిన్సిపాల్ కె. రాఘవేందర్ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డికి వివరించారు. పాఠశాలలో చాలా సమస్యలు పేరుకుపోయాయని ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన సర్పంచ్ కు వివరించారు. పాఠశాల ఆవరణలో కంపచెట్లు ఏపుగా పెరగడంతో ఇబ్బందికరంగా ఉందని వారు తెలిపారు. అలాగే పాఠశాలలో వంటగది నిర్మాణం లేకపోవడంతో వంట సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు సూచించారు. ఇట్టి విషయాన్ని త్వరగా పరిష్కరించాలని ప్రిన్సిపల్ కే రాఘవేందర్ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డికి వివరించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మరొకచోట ఏర్పాటు చేసి విద్యుత్ స్తంభాలను సరైన విధంగా అమర్చాలని వారు వివరించారు. అదేవిధంగా పాఠశాలకు ఉపాధ్యాయులు వేళకు రావాలన్న లేదా విద్యార్థులు వేళ కు రావాలన్నా కూడా బస్సు సౌకర్యం లేదని చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దీనిపై ఉన్నతాధికారులకు తెలపాలని వారు కోరారు. సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నా పరిధిలో చేయవలసిన పనులను సకాలంలో పూర్తి చేసి పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పాఠశాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం విద్యార్థులకు డిక్షనరీలు సర్పంచ్ చేతుల మీదుగా బహుకరించారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి నీ మరియు వార్డ్ మెంబర్లను శాలువాలతో సన్మానించారు.

# వివేకానంద జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు






**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి సభ్యులు బాలు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ముగ్గురులో పోటీలు నిర్వహించబడునని తెలిపారు. మొదటి బహుమతిగా 25 గ్రాముల వెండి వస్తువు, రెండో బహుమతిగా 15 గ్రాముల వెండి వస్తువు, మూడో బహుమతిగా 10 గ్రాముల వెండి వస్తువు, ఇవ్వబడునని, బహుమతుల దాత డీకే విశ్వ ప్రకాష్, డికె జూనియర్స్ అధినేత, ఆత్మకూరు వారు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పేర్లు నమోదుకు వివరాలకు బాలు 948045639, శ్రీనివాసులు 7780179152 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## 24వ వార్డులో అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేసి,స్వంత భవనం మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్, ఐసీడీఎస్ అధికారికి బీజేపీ నాయకుల వినతి**



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేసి,నూతన భవనం మంజూరు చెయ్యాలని బీజేపీ నాయకులు కలెక్టర్ ఆదర్శ సురభి,ఐసిడిసి సూపర్డెంట్ అరుంధతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్. తిరుమలేష్ మాట్లాడుతూ...బందార్ నగర్, పీర్లగుట్ట పరిధిలో అంగన్వాడి సెంటర్ లేకపోవడం వల్ల చిన్నారులు,గర్భిణీ మహిళలు, బాలింతలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.అంగన్వాడి సెంటర్ ద్వారా అందించాల్సిన పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలు, టీకాలు, అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడం కష్టంగా మారిందన్నారు.ముఖ్యంగా ఇతర వార్డ్ లో ఉండడం వల్ల గర్భిణీ స్త్రీలకు ఇబ్బందికరంగా ఉన్నదని,చిన్నపిల్లల భద్రత, శుభ్రత, సౌకర్యాల పరంగా సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.కావున 24వ వార్డులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేసి,నూతన భవనం మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందకుమార్, కార్తీక్, శివకుమార్,యువరాజ్,తోక శివ,చరణ్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి 2023 అమలు సిపిఎస్ రద్దు 6 డిఏ ల విడుదల ఉపాధ్యాయుల సమస్యల పట్ల నల్ల బ్యాడ్జీలతో నిరసన



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల ఉప్పేర్ నందు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలని కోరుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నల్ల బ్యాడ్జీలతో నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చాలా కాలంగా పరిష్కారం కానీ సిపిఎస్ రద్దు,6 డిఏ ల విడుదల , పిఆర్సి 2023 అమలు, సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఆల్ ఇండియా జాక్టో ఉపాధ్యాయుల సంఘం ఆదేశాల మేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

## యువత మత్తుకు బానిస కావొద్దు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి ఎస్సై మాధవరెడ్డి





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** యువత మత్తుకు బానిస కావద్దని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాల గురించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ మత్తుకు బానిస అయితే జీవితాలు నాశనం అవుతాయని, దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు, అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషనరీ ఎస్సై వివేక్, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, గ్రామ సర్పంచ్ కృష్ణా రెడ్డి, వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మండల కేంద్రంలో షేక్ ఫాతిమా వర్ధంతి



**సూర్య న్యూస్ ,మిడ్జిల్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. పార్టీలకు, కుల మతాలకు, అతీతంగా పలువురు నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ షేక్ ఫాతిమా ఒక గొప్ప సంఘ సేవకురాలు, ధైర్యవంతురాలని ఆమె జీవితంలో ఎన్నో ఆటంకాలు, కష్టాలు ఎదురైనా పేద బాలికలకు విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎడ్ల శంకర్, నాయకులు సంపత్ కుమార్, రాజేశ్వర్, బాలయ్య, బుచ్చయ్య, జంగయ్య, ఉస్మాన్, జహీర్, మైబు, శంకర్, శ్రీనివాసులు, బాలస్వామి, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో ఘనంగా స్వామి వివేకానంద ముందస్తు జయంతి వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఐజ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని ముందస్తు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుండి తిక్కరప్ప దేవాలయం వరకు విద్యార్థులతో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గుండిమి రఘువంశీ మాట్లాడుతూ 1863 జనవరి 12న జన్మించిన స్వామి వివేకానంద, అతి పిన్న వయసులోనే ఆధ్యాత్మిక మార్గంలో పయనించి రామకృష్ణ పరమహంస శిష్యుడిగా మారి సన్యాసం స్వీకరించారని తెలిపారు. చికాగోలో జరిగిన అంతర్జాతీయ సమావేశాల్లో భారతీయ గ్రంథమైన భగవద్గీతను అట్టడుగున ఉంచి అవమానించాలని చూసినా, తన అనర్గళ ప్రసంగంతో వివేకానందుడు ప్రపంచ దేశాలను ఆకర్షించి భారతీయ సంస్కృతిని సమున్నత స్థాయిలో నిలబెట్టారని కొనియాడారు. నేటి యువత, విద్యార్థులు వివేకానందుని జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దేశాభివృద్ధికి, సమాజ సేవకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు లోకేష్, బలరాం, నిఖిల్, అశోక్ తో పాటు వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వినతి...



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** 44వ జాతీయ రహదారి మీద ఉండవెల్లి స్టేజి అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేసి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే విజయ్ నీకి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో రోడ్డు సంబంధించిన విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ. జాతీయ రహదారికి స్టేజ్ దగ్గర బస్టాండ్ ఏర్పాటు కోసం రోడ్డు సర్వీసింగ్ వంటి పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటానని వారు హామీ ఇచ్చారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అనువుగా ఉండే స్థలాల్లో ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్డును కొనసాగించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడతానని తెలిపారు. గ్రామానికి లైటింగ్ సౌకర్యాలు 10 గ్రామాల ప్రజలకు అందుబాటులో రోడ్డు పనులు చేసి సమస్య లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని వారు తెలిపారు. బిసి సబ్ ప్లాన్ సాధనకై కృషి చేయాలి. తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధి కోసం తక్షణమే చట్టము చట్టబద్ధత కల్పించి బీసీ సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించాలని బీసీ సంఘాల నాయకులు ఎమ్మెల్యే విజయనికి వినతి పత్రాన్ని అందజేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ సమస్యలపై గళం ఎత్తాలని వారు డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ. బిసి సబ్ ప్లాన్ సాధన కోసం మాట్లాడుతానని హామీ ఇచ్చారు. బీసీల సమస్యలపై చర్చించేందుకు పూనుకుంటానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సామాజిక కార్యకర్త డేటు రాజు అడ్వకేట్ నాగేశ్వరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహాలకు నివాళులర్పించిన బాసు హనుమంతు నాయుడు





**గట్టు సూర్యన్యూస్:** శుక్రవారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామంలో జీవన్న కొడుకు మోషన్న గుండెపోటుతో మరియు సల్కాపురం గ్రామంలో చాకలి నవరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొని ఇరువురి స్వగృహాలకు వెళ్ళి,వారి యొక్క భౌతికకాయాలకు పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మిట్టదొడ్డి గ్రామంలోని మోషన్ కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చులకు నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట మిట్టదొడ్డి సర్పంచ్ శేఖర్, సల్కాపురం సర్పంచ్ తిమ్మప్ప, ఎస్.రాము నాయుడు, నాగరాజు శెట్టి, ఆంజనేయులు, తిరుమల, సుధాకర్, సామెలు, రాజు, ప్రహ్లాద్, వెంకటేష్, వీరేష్, రాము, మోనేష్, అంజిబాబు, రాజు, నరసింహులు, గోవిందు మరియు తదితరులు ఉన్నారు.

## అయిజ మున్సిపాలిటీలో ఫేక్ ఓటర్ల కలకలం: అధికారులకు బీజేపీ వినతి




**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మున్సిపాలిటీలో భారీ సంఖ్యలో అక్రమంగా నమోదైన ఫేక్ ఓటర్ల వల్ల ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు పొంచి ఉందని భారతీయ జనతా పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. శుక్రవారం అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులుకు ఈ అక్రమ ఓట్లపై ఫిర్యాదు చేస్తూ అత్యవసర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా భగత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ఓటర్ల జాబితాలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా వేల సంఖ్యలో ఫేక్ ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని ఆరోపించారు. పట్టణంలో వాస్తవ నివాసం లేని వారు, ఇతర గ్రామాల ఆధార్ అడ్రస్‌లు ఉన్నవారు కేవలం రాజకీయ స్వార్థం కోసం ఇక్కడ ఓటర్లుగా కొనసాగుతున్నారని మండిపడ్డారు. ఇది కేవలం పరిపాలనా లోపం మాత్రమే కాదని, స్థానిక ప్రజల ఓటు హక్కును హరించే కుట్ర అని ఆయన విమర్శించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటరు కార్డు, ఆధార్ కార్డు అడ్రస్ ఒకటే ఉండాలని, వాస్తవ నివాసం లేని వారిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అనర్హులైన వారిని జాబితా నుండి తొలగించకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పారదర్శకమైన ఎన్నికల నిర్వహణే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని, అయిజ ప్రజల హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మణ్ గౌడ్, నాగరాజు, అంజి, లక్ష్మణాచారి, ఖుషి, ప్రదీప్ పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి హుండీ ఆదాయం రూ. 29,42,618 లు







**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మ వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు శుక్రవారం జరగగా రూ.29,42,618 ఆదాయం లభించినట్లు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించిన హుండీ లెక్కింపులో గత ఏడాది రూ.25,62, 300 రాగా ఈసారి రూ.3,80,318 ఆదాయం పెరిగిందని తెలిపారు. అలాగే చింతల ముని దేవాలయం ఆదాయం ఈసారి 1,32,406 ఆదాయం లభించిందని గత ఏడాది రూ.85,832 వచ్చినట్లు తెలిపారు. హిందీ లెక్కింపు కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరగదు సేవా సమితి సభ్యులు దాదాపు 200 మంది పాల్గొని ఉండే లెక్కింపు నిర్వహించారు. అనంతరం వారికి స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రావు బాబురావు మధుసూదన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దేవాలయ సిబ్బంది వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు కోసం అసెంబ్లీలో గళం వినిపించాలి - అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకి వినతిపత్రం



**రాజోలి సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ (బ్యాక్‌వర్డ్ క్లాసెస్) వర్గాల సంక్షేమం కోసం ప్రత్యేకంగా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో తన గళాన్ని వినిపించాలని కోరుతూ, ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడుకి తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, సామాజిక కార్యకర్త దేవిడ్, అడ్వకేట్ నాగేశ్వర్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేసిన నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని బీసీ వర్గాలు విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి రంగాల్లో ఇంకా వెనుకబడి ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సబ్ ప్లాన్ అమలులో ఉన్నట్లే, బీసీ వర్గాలకు కూడా ప్రత్యేక సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా విద్యా సహాయం, ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే విజయుడుని కోరారు.

## వినూత్నంగా రూపొందించిన తపస్ కాలమానిని నవ వసంతానికి నాంది విద్యాప్రగతికి వారధి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో తపస్ నూతనంగా ఆవిష్కరించిన 2026 సంవత్సర క్యాలెండర్లో వినూత్న అంశాలను పొందుపరిచి ప్రతి ఒక్కరి నాలెడ్జ్ మెరుగుపడే విధంగా అంశాలను చేకూర్చి రూపొందించడం జరిగింది అని తెలిపారు.ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల సమావేశం, విద్యార్థుల నో బ్యాగ్ డే తేదీలను, బడిబాట ప్రచారం, ప్రభుత్వ బడుల గొప్పతనం గురించి ప్రత్యేకంగా పొందుపరుస్తూ విద్యా ప్రగతికి వారధిగా రూపొందించడం జరిగిందని మరికల్ మండల విద్యాధికారి మీర్జా కరీముల్లా మండలంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా పలు అంశాలు తపస్ నారాయణపేట జిల్లా బాధ్యులు మఠం శివ శంకర్ మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడడమే తపస్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నటరాజ, గౌరవ అధ్యక్షులు రాములు గౌడ్ జిల్లా బాధ్యులు షీలా సురేష్ జ్యోతి,చంద్రమౌళి, మండల బాధ్యులు రంజిత్,చంద్ర శేఖర్,శ్రీను,చంద్ర శేఖర్,సత్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాల లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు...





**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు శ్రీ వైష్ణవి బాలికల జూనియర్ కళాశాల వారి సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 100 మంది పాఠశాల విద్యార్థులు పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి కింద విద్యార్థిని నందిని కి 2వేల ప్రైజ్ మనీ, రెండో స్థానంలో నిలిచిన దేవమ్మకు వెయ్యి రూపాయలు, మూడో బహుమతి కింద నవ్యశ్రీ కి 500 రూపాయల ప్రైజ్ మనీ అందించారు. అనంతరం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం నాగేశ్వరయ్య, పీఈటీ పరంజ్యోతి, ఉపాధ్యాయులు, వైష్ణవి కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్ , అకాడమిక్ అడ్వైజర్ సుగురు జైపాల్ రెడ్డి , చైర్మన్ డాక్టర్ శ్రీరామ్, దిలీప్ కుమార్, నాగరాజు, మహలింగ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్టేజి నుంచి రోడ్డుకి ఇరువైపులా చెత్త పొదను తొలగించుట



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో కన్మనూర్ గ్రామ రైస్ మిల్ నుంచి ఎక్లాస్ పురం గేటు వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లను ముళ్లపొదలను తొలగించడం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ వాహనాలకు చాలా అంతరాయం కలుగుతుందని వాటిని జెసిబి ద్వారా తొలగించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బండారు రామేశ్వరమ్మ మల్లేష్ వార్డు సభ్యులు బండారు మహేష్ గ్రామ ప్రజలు బోయ కురుమయ్య బండారు హనుమంతు సందుపల్ల రాములు పట్టి నరేష్ పెద్దలు ఆలోచించి స్వచ్ఛందంగా ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది తెలిపారు.

## జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీలో డాక్టర్ మణికంఠ గౌడ్ కి చోటు..



**మక్తల్ సూర్య న్యూస్ :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీలో మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ కి అవకాశం దక్కింది. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ... పార్టీలో క్రమశిక్షణ కష్టపడి పనిచేసినందుకు అతి తక్కువ కాలంలోనే రాష్ట్రనాయకత్వం గుర్తించి రాష్ట్ర స్థాయి యువ జన భాగంలో చోటు దక్కినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్లూరికి తెలంగాణ రాష్ట్ర నాయకత్వానికి మక్తల్ జనసేన నాయకులకు ధన్యవాదాలు కృతజ్ఞత తెలుపుతూ మణికంఠ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు.

## నేరస్తులకు శిక్షలు పడేలా సమన్వయంతో పనిచేయాలి - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




**నారాయణపేట నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నేరస్తులకు శిక్ష పడేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ కోరారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యా లయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. నేరస్తులకు శిక్షలు పడటంలో, కేసుల ఇన్వెస్టిగేషన్ కి సంబం ధించిన రెవెన్యూ, జ్యుడీషి యల్, మెడికల్ డిపార్ట్మెంట్ అధికారులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ పోలీసు దర్యాప్తులో ఎదురయ్యే ఇబ్బందులను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించుకుంటూ కేసులను సమయపాలనతో పూర్తి చేయాలని సూచించారు. నేరస్తులకు శిక్షలు పడేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, దర్యాప్తు, సాక్ష్యల సేకరణ, వైద్య నివేదికలు, న్యాయ ప్రక్రియలు వేగంగా పూర్తయ్యేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన డి ఎం ఎచ్ ఓ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, రెవెన్యూ అధికారులను జిల్లా ఎస్పీ శాలువాలతో సత్కరించి, పూల మొక్కలు అందించి అభినందించారు. నేరాల నియంత్రణ పై దృష్టి సారించాలి: జిల్లా ఎస్పీ జిల్లా పరిధిలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు.జిల్లాలో నేరాల నియంత్రణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఎస్పి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా కోర్టు డ్యూటీ అధికారులతో, న్యాయ, మెడికల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచే యాలని పేర్కొన్నారు. పోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేయాలి అని అన్నారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాలని అలాగే షి టీమ్, లోకల్ పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకొని ఫిర్యాదులను పెండింగ్లో లేకుండా చూడాలని ఒకవేళ పెండింగ్ ఉంటే ఎందువల్ల పెండింగ్ ఉంది ఉన్న సమాచారాన్ని వాళ్లకు తెలియపరచాలని తెలిపారు. నీతి నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ గారు తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా డి టి ఓ అధికారులతో కలిసి ప్రజలకు వాహనదారులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి రోడ్డు ప్రమాదం నివారించడానికి కృషి చేయాలి అని అన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఇప్పటినుండి ముందస్తు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, జిల్లా వైద్య అధికారి జయ చంద్ర మోహన్, డి టి ఓ మెగా గాంధీ, రిటైర్డ్ రెవెన్యూ అధికారి బాలాజీ సఫారీ, సీఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాజు, రాముడు, విజయ్ కుమార్, బాలరాజు, రాజా శేఖర్, అశోక్ బాబు, రమేష్, రాము, నవీద్, సునీత, గాయత్రి, రేవతి, మహేశ్వరీ తది తరులు పాల్గొన్నారు.

## వివేకానందుని బోధనలు యువతకు దిక్సూచి: రామచంద్రారెడ్డి

**- అయిజ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జనవరి 12 జాతీయ యువజన దినోత్సవ వేడుకలు**





**ఐజ సూర్య న్యూస్ :** యువత తమలోని అంతర్గత శక్తిని గుర్తించి, ఆత్మవిశ్వాసం మరియు క్రమశిక్షణతో ముందుకు సాగాలని జోగులాంబ గద్వాల జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అయిజ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జనవరి 12 జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్రారెడ్డి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాలు నేటికీ ఎంతో ప్రాసంగికమని కొనియాడారు. నైతిక విలువలు, దేశభక్తిని అలవర్చుకున్నప్పుడే దేశానికి బలమైన భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు వివేకానందుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా సంకాపురం రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జీవిత చరిత్ర మరియు ఆయన రాసిన పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని, స్ఫూర్తిని నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ బీజేపీ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, కళాశాల అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని స్వామి వివేకానందకు ఘన నివాళులు అర్పించారు.

## శ్రీలక్ష్మి కాన్సెప్ట్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు





**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి కాన్సెప్ట్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చిన్నారులకు మరియు చిన్నారుల తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియపరిచారు. చిన్నారులు నృత్యాలు బసవన్నల సన్నాయి ముత్యాలముగ్గులతో గొబ్బెమ్మలతో పాఠశాల ఆవరణ పండుగ వాతావరణంలో సందడిగా మారింది. పాఠశాల కరెస్పాండెంట్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రారంభమైన నెలలోనే మొదటి పండుగగా జరుపుకునేదే సంక్రాంతి అంటూ సంక్రాంతి పాడిపంటలకు నిలయం ఈ పండుగ రైతన్నల పండుగగా జరుపుకుంటారని ఈ పండుగ గంగిరెద్దుల సంబరాలు, కోడి పందాలు, చిన్నారుల ఆటపాట, గ్రామాలలో అయితే మహా సంబరాలే వేరు అంటూ కోలాటం మరియు చిన్నారులు పతంగుల ఎగరవేస్తూ ఆనందంతో గడుపుతారని మరిముఖ్యంగా రైతులు అయితే పొలం పనులు చేస్తూ పొలం పనులకు సహాయపడ్డ బసవన్నలను కడిగి ముస్తాబు చేసి పూజిస్తారని మకర సంక్రాంతి, భోగి, కనుమ గురించి వివరంగా వివరిస్తూ మన నిజ జీవితంలో అందరికీ మంచే జరగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అంటూ చిన్నారులకు అధ్యాపక బృందానికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా పీఎం శ్రీ పాఠశాలకు కేటాయించిన చెలిమి అనే కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు స్వతహాగా పేపర్ క్రాఫ్ట్ ఉత్పత్తులు తయారు చేశారు. ఏక్ భారత్ శ్రేష్ఠభారత్ సాంస్కృతిక కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల సంస్కృతి ఆచారాలు సాంప్రదాయాలు తెలిపేలా భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించేలా వివిధ రకాల వేషధారణలతో భాషలతో ఆకట్టుకున్నారు. ఫుడ్ ఫెస్ట్ పేరుతో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా వివిధ రకాల పిండి వంటలు పోషకాహార కూరగాయలు ఆకుకూరలు తో వివిధ రకాల వంటలు తయారుచేసుకొని వాటిని ప్రదర్శించడం జరిగింది. అలాగే పాఠశాలలో కైట్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా స్వతహాగా రకరకాల పతంగులు తయారుచేసి ఎగరవేశారు. రంగోలి కార్యక్రమంలో అమ్మాయిలు, అబ్బాయిలు ఉత్సాహంగా పాల్గొని అందమైన ఆకర్షణీయమైన ముగ్గులతో పాఠశాల ప్రాంగణానికి సంక్రాంతి శోభను తీసుకువచ్చారు. దాసు అలంకరణలతో విద్యార్థులు అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి ఉపాధ్యాయులు సిఆర్పి పాల్గొన్నారు.



## అవినీతికి ఆస్కారంలేదనే

### విబిజి రాంజి పై కాంగ్రెస్ అక్కసు

### కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువ చ్చిన విబీ జి రాం జీ పతకం లో ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా చట్టం తీసుకువచ్చిందని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది,జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అవినీతికి అలవాటు పడిన కాంగ్రెస్ వీబి జి రాం జీ పథకంలో అవినీతికి ఆస్కారం లేకపోవడంతో ఆపార్టీ నాయకులుగగ్గోలు పెడుతున్నారని విమర్శిం చారు. ఇదివరకు ఉన్న ఉపాధి హామీ పథకం కు ఎలాంటి చట్టబద్దత లేదని ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోడీ పథకానికి చట్ట బద్దత తీసుకు రావడమే కాకుండా పనిది నాలు వంద నుంచి125 రోజు లకు పెంచడం జరిగింద న్నారు. కానీ అవినీతికి తావు లేకపోవడంతో పేద కూలీలకు ఉపాధి అందకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటూ దుష్ప్రచా రం చేస్తోందని మండిపడ్డారు. అంతే కాకుండా కూలీ డబ్బు లు ఇప్పుడు ఎలాంటి అవినీ తికి తావు లేకుండా నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తా రని అన్నారు.అలాగే సోషల్ ఆడిట్ గ్రామ పంచాయతీలకు అప్పగించింది అని తెలిపారు. ఇంత సులువైన పథకం రూపొందిస్తే కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తున్న దని ప్రజలు నమ్మొద్దని కాంగ్రె స్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాల ని కోరారు.

### శ్రీ సాయి స్కూల్ లో ముంద స్తు సంక్రాంతి సంబరాలు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రం లోని శ్రీ సాయి స్కూల్ లో ప్రీ ప్రైమరీ చిన్నారులు శుక్ర వారం ముందస్తు సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారి టీచర్స్ కొత్త బియ్యం, బెల్లం, పాలు, డ్రై ఫ్రూట్స్ తో సంక్రాంతి పొంగలి తయారు చేసి చిన్నారులకు వితరణ చేశారు.అనంతరం గాలిపటాలు ఎగురవేశా రు.సంక్రాంతి పాటలకు నృత్యాలు చేశారు.విద్యార్థుల హరిదాసుల వేషధారణ చూపరులను ఆకట్టుకున్నా యి. బాల బాలికలు రంగు రంగుల కొత్త బట్టలు ధరించి కోలాహలం చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ సాయిలీ ల, అమీనా, హెచ్.నర్సింహా, సుమ, శ్రావణి, మాధవి, సుమలత, అనసూయ, లక్ష, సోనీ, శివలీల తదితరులు పాల్గొన్నారు.

### విద్యాధికారిని గాయత్రి చే క్యాలెండర్ ఆవిష్కరణ



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల ధన్వాడ నందు మండల విద్యాధికారిణి గాయత్రి చే డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలురు మరియు బాలికల ఉన్నత పాఠశాల ల ఉపాధ్యాయులు మరియు యుటిఎఫ్ సభ్యులు బి వెంకటేష్ , నర్సింగ్ రాజ్, శ్రీనివాసులు మరియు గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ పెద్దచెరువు లోని నీటిని ఖరీఫ్ పంటకు విడుదల చేయాలి



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ పెద్ద చెరువు ఖరీఫ్ పంట నీళ్ల గురించి తాసిల్దార్ సింధుజ కి మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి నీటి విడుదల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దాదాపు 190 ఎకరములకు పెద్ద తుమ్ము క్రింది పొలాలకు నీళ్లు విడుదల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా గ్రామ రైతులను కందూరు శ్రీనివాస్ రెడ్డి పటేల్ నరసింహులు ముసలి నరసింహులు ఆర్కోట్ వెంకటరెడ్డి గుంజనూరు మల్లేష్ సాకలి నరసింహులు కొండప్ప కొండప్ప బొడ్రాయి గడ్డప్ప నెంబర్ బాలప్ప మొదలగువారు ఎమ్మార్వో సింధియా మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## మంథన్ గోడ్ గ్రామాన్ని అగ్రగామిగా నిలుపుదాం

### సర్పంచ్ రాజేందర్ గౌడ్ పిలుపు



**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిదిలోని మంథన్ గోడ్ గ్రామంను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదామని సర్పంచ్ రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ప్రజలు, అధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా సర్పంచ్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్యక్రమాలకు సంబంధించి గ్రామంలో ఉన్న మురుగునీటి గుంతలను పూడ్చడం, రోడ్ల పైన ఉన్న గుంతలను మొరం సహాయంతో పూడ్చడం, తాగునీటి సమస్య, వీధి దీపాలు ఏర్పాటు, సిసి రోడ్లు, డ్రైనేజీలు , టీచర్ల కొరత ఇతర సౌకర్యాలు, తాగునీటి కోసం స్టీల్ ట్యాంక్ ఏర్పాటు, విద్యుత్ సమస్య, బాల్య వివాహాలు, ఇతర మూఢాచారాలపై అవగాహన వంటి అన్ని అంశాలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులతోపాటు మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీల, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

### సంస్కృతికి ప్రతిబింబం సప్తవర్ణాల రంగవల్లులు

### ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్ :** సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందులో భాగంగా సంస్కృతికి ప్రతిబింబం సప్తవర్ణాల రంగులని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శు క్రవారం నుండి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఉండడంతో లింగాల, అంబటిపల్లి హైస్కూల్లల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. తెలుగు సంస్కృతికి ప్రతిబింబించేలా విద్యార్థినులు వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. పల్లె సంస్కృతి సాంప్రదాయం వర్తమాన అంశాలు, రైతులు జవానుల సేవలు గుర్తించేలా తీర్చిదిద్దిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ మాట్లాడుతూ రంగులతో ముగ్గులు వేయడం మానసిక ప్రశాంతతకు దోహదం పడుతుందని అన్నారు. సంక్రాంతి ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజేసేలా సంక్రాంతి సంబరాల పేరిట రంగవల్లుల పోటీలు నిర్వహించడం హర్షనీయమని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను ప్రోత్సహించేందుకు నైపుణ్య అభివృద్ధికి ఇటువంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబటిపల్లి హై స్కూల్ జిహెచ్ఎం నిరంజన్, లింగాల హై స్కూల్ ఇన్చార్జ్ హెచ్ఎం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి..

### మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని కల్వకుర్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాస వారోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు నియమ నిబంధన పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎం వి ఐ అశోక్ కుమార్ తెలిపారు, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షతంగా గమ్యానికి చేరాలని సూచించారు, సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### టీఎస్ యుటిఎఫ్ డైరీ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరం

### చారకొండ మండల విద్యాధికారి ఝాన్సీరాణి



**చారకొండ, సూర్య న్యూస్:** టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ,మరియు క్యాలెండర్ 2026 ను మండల విద్యా వనరుల కేంద్రంలో చారకొండ మండల విద్యాధికారి ఝాన్సీ రాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సంవత్సరం లో వచ్చిన జీవోల బుక్ , డైరీ మరియు క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఎంతగానో మార్గదర్శకంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏ చిన్నయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు 2023 జులై నుండి రావాల్సిన పిఆర్సీ వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని ఉపాధ్యాయులపై బలవంతంగా రుద్దిన టెట్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్లుఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె. లింగమయ్య మండల అధ్యక్షులు యన్ మహిపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి రాంబిక్షం, ఉపాధ్యక్షులు సి. కృష్ణయ్య, ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి పి.నారాయణ, గౌరవ అధ్యక్షులు పి.అంజయ్య, వై. రామకృష్ణ మరియు కార్యదర్శులు తుల్చ,అల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖ మినిస్టీరియల్ ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో జిల్లా కార్యాలయం,వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వివిధ జిల్లా ఉప ఆరోగ్య కార్యాలయం లలో పనిచేస్తున్న మినిస్టర్స్ సిబ్బంది మినిస్ట్రియల్ ఫోరం కమిటీని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మినిస్టర్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా సుదర్శన్ కార్యదర్శిగా విజేందర్ కోశాధికారిగా నదీమ్ సల్మాన్ అసోసియేటు అధ్యక్షునిగా భరత్ కుమార్, ఉపాధ్యక్షులుగా బుచ్చయ్య,హరికృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, మహిళా ఉపాధ్యక్షులుగా అవనిజ, పార్వతమ్మ, ఉప కార్యదర్శిగా వెంకటేష్, జ్ఞానేశ్వర్, అన్వర్ బేగం, ప్రియాంక నిర్వహణ కమిటీ కార్యదర్శిగా నాగయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా చెన్న కేశవ్,జిల్లా అడక్ కమిటీ సభ్యులుగా పి.కృష్ణయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ రెండు సంవత్సరాలుగా ఫోరం సేవలు అందిస్తారని అధ్యక్షులు సుదర్శన్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక సూర్య దినపత్రిక - చారకొండ ఎస్ఐ పి వీరబాబు



**చారకొండ, సూర్య న్యూస్ :** ప్రజా గొంతుక సూర్య దినపత్రిక అని చారకొండ ఎస్సై పి వీరబాబు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో సూర్య దినపత్రిక ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను చారకొండ ఎస్ఐ పి వీరబాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యల పై పారదర్శకంగా, నిర్భయంగా నిష్పక్షపాతంగా అనేక కథనాలు పత్రికలో ప్రచురిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తూ ఈ పత్రిక తన విశ్వసనీయతను చాటుతుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర కీలకమని సామాజిక బాధ్యతతో వార్తలు అందించడంలో ముందు ఉండటాన్ని ఎస్ఐ పి వీరబాబు అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, కానిస్టేబుల్ శేఖర్, ప్రశాంత్, మహేష్,ఆర్యవైశ్య సంఘం నాయకులు చిత్తనూరి రమేష్, రజక సంఘం నాయకులు పగడాల యాదయ్య మండల సూర్య విలేఖరి పగడాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుములతో బయలుదేరిన ధన్వాడ అయ్యప్ప స్వాములు



**ధన్వాడ సూర్య న్యూస్ :** 41 రోజులు నిష్ఠతో అయ్యప్ప స్వామి వారి దీక్షబూని ధన్వాడ అయ్యప్ప మాల ధారణ స్వాములు కేరళ రాష్ట్రంలోని శబరిమలైకు ఇరుముడితో బయలుదేరారు. ఇట్టి కార్యక్రమంలో వేణు గురు స్వామి ఉమేష్ గురుస్వామి, లంకల శ్రీనివాస్ గురు స్వామి చాకలి అమర్నాథ్ శ్రీనివాస్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టెట్ నుండి మినాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయుల నిరసన -ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు కే శ్రీధర్ రావు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా నియమించిన ఉపాధ్యాయులను టెట్ పరీక్ష విధానం నుండి వినాయక ఇవ్వాలని శుక్రవారం నాడు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపినట్లు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కే శ్రీధర్ రావు తెలిపారు. గతంలోనే అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వం ఎంపిక చేసి నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిపల్లి, బల్మూర్, వెల్టూర్, తెలకపల్లి, బిజినపల్లి,తాడూరు అచ్చంపేట, వివిధ పాఠశాలలో జాక్టో ఇచ్చిన పిలుపుమేరకు నిరసనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రమేష్, విష్ణు ,చంద్రశేఖర్, ఆంజనేయులు, సంతోష్, ప్రకాష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి. - టీఎస్ యుటిఎఫ్ డిమాండ్



కోదేరు, సూర్య న్యూస్: ఆల్ ఇండియా జాయింట్ ఆక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్(ఏఐజేఏ సీటీఓ) పిలుపు మేరకు శుక్రవారం పాఠశాల స్థాయిలో టీఎస్ యుటిఎఫ్ కోడేరు మండల ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని అలాగే నూతన జాతీయ విధానాన్ని రద్దు చేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోదేరు మండల టీఎస్ యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు వెంకటయ్య, అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ మరియు యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఈశ్వర్, యుటిఎఫ్ ప్రతినిధులు అశోక్, అగ్గరయ్య, శ్రీనివాసులు,లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల బెక్కెం గ్రామ పంచాయతీకి చెందిన మండ్ల మద్దిలేటి కూతురు మండ్ల అక్షత ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందగా వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకుపోగా ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి చెక్కును మంజూరు చేయించారు. ఆ చెక్కును బాధిత కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న అనారోగ్య బాధితులకు మంత్రి జూపల్లి కృష్ణారావు గారి సహకారంతో సీఎం సహాయనిధి రూపంలో సహాయం చేయడం జరిగిందన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు తిరుపాలు, రామస్వామి, కురుమూర్తి, చిన్నయ్య సాగర్, మందడి మధు, గోవిందు, ఫోటోలశేఖర్, బోయ ఉషన్, విమలెంక శివుడు, శివశంకర్, గుండా కిరణ్ కుమార్, జుర్రు కురుమూర్తి, శివ గౌడ్, పుల్లాసి కురుమూర్తి, చాకలి ఈశ్వరయ్య, నరసింహ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పి.డాక్టర్ వినీత్ అన్నారు.నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం రోడ్డు భద్రతకు సంబంధించిన సూచిక బోర్డులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, ఆర్ టి ఎ సభ్యుడు పి.రాజు,డి టి ఓ అ మెగా గాంధీ తో కలిసి పంపిణీ చేశారు. రోడ్డు భద్రత నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ జోన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు "గో స్లో", సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, రాంగ్ రూట్లో వాహనాలు నడపరాదు అనే స్లోగన్లతో రూపొందించిన మొత్తం 18 రోడ్డు భద్రత సూచికల బోర్డులు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా పాఠశా లలు, కళాశాలల సమీప ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాల ను నడపాలని సూచించారు. ఈ విలువైన సూచిక బోర్డులను అందించిన ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్ను జిల్లా ఎస్పీ అభినందించారు. మొదటగా జిల్లా కేంద్రంలో ఈ సైన్‌బోర్డులను ఏర్పాటు చేయడం అభినందనీయ మని, తదుపరి జిల్లా వ్యాప్తం గా అన్ని పాఠశా లలు, కళాశా లలు మరియు ప్రధాన రహ దారుల వద్ద ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనదారులకు రోడ్డు భద్ర తపై అవగాహన కల్పించాలని సూచించారు. నేటి బాలలే భావి భారత పౌరులని, అలాంటి విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీ సులు,రవాణా శాఖ సమన్వ యంతో ఈ చర్యలు చేపట్టిన ట్లు పేర్కొన్నారు.అలాగే రోడ్డు నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. జిల్లా రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా జిల్లా పరిధిలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఆకాం క్షంచారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, ట్రాఫిక్ ఎస్ ఐ పాల్గొన్నారు

## మంత్రి జూపల్లిని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదు. - కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు.

### - మంత్రి పదవిని త్యాగం చేసిన ఉద్యమకారుడిపై విమర్శలా? ఖబర్దార్ కేటీఆర్

### - త్యాగాన్ని తక్కువ అంచనా వేయొద్దు కేటీఆర్‌కు కాంగ్రెస్ హెచ్చరిక.

### - అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరు ఉప సర్పంచ్ బాలేశ్వరమ్మ.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ కద్దాల బాలేశ్వరమ్మ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాజేశ్వరరావు పాల్గొని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలి రాజీనామా చేసి ఉద్యమంలోకి దిగిన త్యాగధనుడు జూపల్లి కృష్ణారావు అని, తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమకారుడని, కాంగ్రెస్ అధిష్టానాన్నే ఎదిరించి రాజీనామా చేసి ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జూపల్లి గారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అప్పటి పాలకులు అధికారంలోకి రావడానికి జూపల్లి గారి రాజీనామా, ఆయన నడిపిన ఉద్యమమే పునాదిగా నిలిచిందని, ఆ త్యాగం ఫలితంగానే పదేళ్ల పాలన సాగిందన్నారు. రెండువేల పద్దెనిమిది ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పద్నాలుగు నియోజకవర్గాల్లో పదమూడు చోట్ల విజయం సాధించేందుకు జూపల్లి గారు ఊరూరా తిరిగి శ్రమించారని, అలాంటి నాయకుడిని వెనకనుంచి దెబ్బతీసి నేడు నీతులు చెప్పడం రాజకీయ ద్రోహమని మండిపడ్డారు. రెండువేల ఇరవై మూడు ఎన్నికల్లోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పన్నెండు నియోజకవర్గాల్లో విజయంలో జూపల్లి గారి పాత్ర నిర్ణాయకమని, తన నియోజకవర్గంతో పాటు సమీపంలోని ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించుకున్న దూరదృష్టి ఆయనదేనని తెలిపారు. జూపల్లి గారి రాజకీయ బలం ఏమిటో ఇప్పటికే కేటీఆర్‌కూ, ఆయన తండ్రి మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావుకు తెలుసని వ్యాఖ్యానిస్తూ, నేడు అసత్య ప్రచారాలతో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇకపై జూపల్లి పేరు నోటికి తెచ్చే ముందు సంయమనం పాటించి నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిస్తూ ఖబర్దార్ కేటీఆర్ అని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్, జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, బోయ కురుమయ్య, సారాయి మల్లేష్, బోడ వరలక్ష్మ, సింగారం కృష్ణ, ఏటూరి కురుమయ్య, దౌద అనూష, ఊరకొండ ఈశ్వరమ్మ, కుందేళ్ళ మల్లేష్, బోడ గంగయ్య, సాకలి శ్రీను, శివ, కృష్ణ, మల్లేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం లో జర్నలిస్టుల పాత్ర కీలకం: వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** యువత, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి అన్నారు.శుక్రవారం టీయుడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో ఇటీవల వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సునీతారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులతో పలు అంశాలపై జిల్లా ఎస్పీ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.సునీత రెడ్డి మాట్లాడుతూ...ఎడ్యుకేషన్ హబ్ గా ఉన్న వనపర్తి జిల్లాలో యువత చెడుదారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.సమాజాన్ని, ప్రధానంగా యువత,విద్యార్థులను పట్టిపీడిస్తున్న గంజాయి, మాదక ద్రవ్యాలు కల్తీకల్లు, మద్యం తదితర మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై,బాల్య వివాహాల నియంత్రణపై పోలీసు శాఖ ప్రధానంగా దృష్టి సారిస్తుందని చెప్పారు.నార్కోటిక్స్, డ్రగ్స్ వంటి వాటిపై తాను గతంలో పనిచేసిన ప్రాంతాల్లో ఉక్కు పాదం మోపడం జరిగిందని వివరించారు.సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అలాంటి వాటి పట్ల మీడియా విరివిగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలని కోరారు.బెట్టింగ్ యాప్స్ వల్ల ఎంతోమంది జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.జిల్లాలో నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.యువత, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా సామాజిక బాధ్యతగా ఆరోగ్య సమాజ నిర్మాణంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించాలని సూచించారు.టీయుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ.. గతంలో రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించడంతో పాటు యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా భవిష్యత్తులో తమ యూనియన్ ఆధ్వర్యంలో మదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని అందుకు పోలీస్ శాఖ సహకారం తీసుకుంటామని అన్నారు. పోలీస్ శాఖ, జర్నలిస్టులు సమన్వయంతో పనిచేస్తూ నేర రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్లు మల్యాల బాలస్వామి, ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు,బి.రాజు,జిల్లా ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, గోపాల్, కోశాధికారి ద్వారపోగుమన్యం,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు సాగర్, నరసింహారాజు, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్, టౌన్ అధ్యక్షుడు అరుణ్, యూనియన్ జిల్లా నాయకులు వెంకట్ గౌడ్,తిరుపతయ్య, ఫారూఖ్ పటేల్, ధనుష్, రంగస్వామి, సురేష్, అరుణ్, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాలిడేషన్ అక్ట్ ఉపసంహరించుకోవాలి : పెంచనర్ల డిమాండ్



**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను రెండుగా విభజించే వ్యాలిడేషన్ యాక్ట్ ను ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు పెన్షనర్లు నిరసన తెలిపారు. "వ్యాలిడేషన్ ఆక్ట్ వల్ల 1- 01- 2026కు ముందు రిటైర్ అయిన వారికి పిఆర్సి ,డిఆర్ ప్రయోజనాలు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2026 తర్వాత వారికి మాత్రమే పెన్షన్ రివిజన్ ఉంటుందని సంకేతాలు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ఈపీఎస్ పెన్షనర్స్ పరిస్థితి మరీ దారుణంగా ఉందని, వేయి రూపాయల పెన్షన్తో ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. తొమ్మిది వేల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ సంఘాల బాధ్యులు బిఎస్ఎన్ఎల్ నుండి రంగయ్య ,కృష్ణయ్య పోస్టల్ నుండి ఏలక్ష్మయ్య, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం టాప్రా నుండి కె.రామదాసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం



**సూర్య న్యూస్ కొత్తకోట :** గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యమని మార్కెట్ చైర్మన్ పల్లెపాకు ప్రశాంత్ సూచించారు.ఎంఈఓ ఆధ్వర్యంలో సి.ఎం కప్ ప్రచారానికి కొత్తకోటలో ఘనంగా టార్చ్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్--2025 ద్వారా గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపాకు ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కళలల కు ప్రసిద్ధి : ప్రిన్సిపాల్ గోపాల్



**ఆత్మకూర్ /సూర్య న్యూస్:** తెలంగాణ కలలకు ప్రసిద్ధి అని ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల ముగ్గులు వేయడం జరిగింది. ప్రతిభ కనబరిచిన వారికి త్వరలోనే బహుమతులు అందజేస్తామని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగులతో అనేక ముగ్గులు వేయడం జరిగిందని, ముగ్గులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలోనే బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ భాగ్య వర్ధన్ రెడ్డి, విశ్వేశ్వర్ ,రాఘవేంద్రరావు, శ్వేతా, లలితమ్మ ,వీణ ,చైతన్య రాణి ,కురుమూర్తి, సునీల్ కుమార్ రెడ్డి, పావని, స్వాతి, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ 2026" డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**చిన్నంబావి, సూర్య మేజర్ న్యూస్ :** టీఎస్ యుటిఎఫ్ 2026 నూతన క్యాలెండర్ డైరీ ని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు భోగరాజు వెంకటేశ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మండలంలోని పెద్దదకడ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి రాజేందర్ రావు దగడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోవింద్ అయ్యవారిపల్లి కాంప్లెక్ప్రధానోపాధ్యాయులు. లక్ష్మణ్ గౌడ్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ - 2026 డైరీ మరియు క్యాలెండరు ఆవిష్కరణ చేయడం జరిగింది.లిఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ చిన్నంబావి" మండల అధ్యక్షులు భోగరాజుల వెంకటేష్, మాట్లాడుతూ. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘము టీఎస్ యుటిఎఫ్ ఒక్కటే అని,అలాగే,ఉపాధ్యాయులకు పెండింగ్ డి ఎ లు, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ూ ఖుఖీ సీనియర్,నాయకులునాగరాజు చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి ఖ. శివ శంకర్, కోశాధికారి ఇ. బాలరాజు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఖ+దీఎ ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## లీగల్ సర్వీస్ సెల్ అథరిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రహదారి భద్రత కార్యాచరణ కార్యక్రమం.

**- వాహనదారులు రహదారి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి లిఎస్సై హిమబిందు**



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీ రంగపూర్ మండల కేంద్రంలో పర లీగల్ శ్రీరంగాపూర్ కోఆర్డినేటర్ కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ గ్రామ సర్పంచ్ మదిలేటి , జిల్లా లీగల్ సర్వీస్ అథరిటీ అడ్వకేట్ కళ్యాణి మరియు శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు సమక్షంలో రహదారి భద్రత కార్యాచరణ కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. శ్రీ రంగపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేట్టి మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణం చేస్తున్నప్పుడు కచ్చితంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ఉపయోగించి ప్రాణాలను సురక్షతంగా ఉంచుకోవాలని కోరారు.అతివేగంగా ద్విచక్ర వాహనం నడపడం మరియు త్రిపుల్ రైడింగ్ వంటివి చేయకూడదని కోరారు.తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలను అరికట్టాలని వారు కోరడం జరిగింది. ఎస్సై హిమబిందు మాట్లాడుతూ వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడపడం ఊహించని ప్రమాదాలు జరిగి వారి కుటుంబం రోడ్డు కు పడుతుందని ఆమె అన్నారు. అందుకని మద్యం తాగి వాహనాలను నడపరాదని నడిపిన వారిపై తగు చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆమె హెచ్చరించారు. వనపర్తి లీగల్ సర్వీస్ అథరిటీ సెల్ వారు ఈ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రజల్లో అవగాహన కలుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల ఎస్సై హిమ బిందు, శ్రీరంగాపూర్ మండల సర్పంచ్ మద్దిలేటి, మండల లీగల్ కోఆర్డినేటర్ కల్పన అథరిటీ అడ్వకేట్ కళ్యాణి తోపాటు శ్రీరంగాపురం గ్రామ మరియు మండల యువతి యువకులు మహిళలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**- వీబీజీరామ్జీ చట్టని తక్షణమే రద్దు చేయాలి**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి**



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలనీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి లు అన్నారు.శు క్రవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థికంగా ఆసరాగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందన్న..అక్కస్ తో బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రపై ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈనెల 11న గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాలలో దీక్ష చేపట్టాలని పిలుపునిచ్చారు.సామాన్య ప్రజలకు మేలు చేయాలనే సంకల్పం ఉండాలి గాని..బిజెపి పార్టీ లాగా పేర్లు మార్చుకుంటూ పోవడం సరికాదన్నారు.గతంలో 100% కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తున్న పరిస్థితిని గుర్తు చేశారు.కానీ బిజెపి ప్రభుత్వం మొండి వైఖరితో కేంద్ర ప్రభుత్వం 60%, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు ఇవ్వాలని రాస్త్రాలపై ఆర్థిక భారాన్ని మోపుతుందన్నారు. వీబీజీరామ్జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు శంకర్ ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మ,మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారీ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ విద్యా వ్యాప్తికి కృషిచేసిన మొదటి ముస్లిం మహిళ ఫాతిమా షేక్

**- బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ రాములు యాదవ్**



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మున్సిపాలిటీలో ఫాతిమా షేక్ జయంతి సందర్బంగా బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలోజయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ 19వ శతాబ్దంలో మహారాష్ట్రలోని మహిళల ఫాతిమా షేక్ విద్య వ్యాప్తికి కృషిచేసారన్నారు తొలి గురువులు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే తో పాటుగా ఫాతిమా షేక్ విద్య ఉద్యమంలో పాల్గొని ఆ కుటుంబానికి తోడుగా నిలిచిన దేశ తొలి ముస్లిం మహిళ టీచర్ ఫాతిమా షేక్ అని అన్నారు సావిత్రిబాయి పూలే తో కలిసి దళిత ముస్లిం బాలికల విద్యా వ్యక్తికి కృషి చేస్తూ పూలే దంపతులకు అండగా ఫాతిమా కుటుంబం నిలిచింది అని సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఇంట్లోనే విద్యావంతురాలు అయింది అని ఫాతిమా షేక్ ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్ సహకారంతో విద్యను అభ్యసించిందన్నారు 1851లో ముంబైలో రెండు పాఠశాలల స్థాపనలో పాల్గొన్నారు ఫాతిమా షేక్ అని వారి సేవలు చిరస్మరణీయం అన్నారు. వీరిద్దరూ అట్టడుగు కులాల ఆడపిల్లలకు ఆధిపత్య కులాల ఆడపిల్లలకు విద్యను అందించి వారి సాధికారతకు కృషిచేసిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు అని నిమ్న కుల మతాల పిల్లలకు విద్యను బోధించారు ఫాతిమా కుటుంబం పోలే దంపతులకు అండగా ఉన్నారని మతభేదాలు వేడి సమానత్వ ఆలోచనలకు అండగా నిలబడి భారతీయ స్త్రీవాదానికి పునాది వేశారన్నారు 1952లో మహిళా సేవ మండల సంఘాన్ని స్థాపించి లింగ విమర్శలతో పిత్రు సామ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిందని వారి సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త గంగాధర్, మిషేక్, లతీఫ్, రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,మథిన్ తహర్ ,హొటల్ కురుమూర్తి ,గట్టన్న, సుభాష్ ,రామకృష్ణ, యాదవ్, రాజశేఖర్, మైముద్ తయ్యబ్, గోకరయ్య, పాండు, వెంకటేష్ యాదవ్, భాస్కర్, మైనారిటీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం కొరకు స్థలం కేటాయించాలి.



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పర్దిపూర్ గ్రామంలో అంబేద్కర్ భవనం కొరకు స్థలం కేటాయించాలని గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు తహసిల్దార్ కార్యాలయం ముందు నాయబ్ తహసీల్దార్ ఎస్ చంద్రశేఖర్ కి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోప్య నాయక్ తాండ సర్పంచ్ రాములు, సంఘం ఉపాధ్యక్షుడు బిక్కి మైబు వారు మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అంబేద్కర్ భవనాన్ని మంజూరు చేయించినట్లు తెలిపారు. భవనాన్ని నిర్మించుటకు గ్రామ పరిధిలోని 76 ఈ సర్వే లో ఉన్న ప్రభుత్వ భూమిని అంబేద్కర్ భవనానికి తక్షణమే కేటాయించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్, సహాయ కార్యదర్శి రాజేష్, కోశాధికారి భాస్కర్, బాలరాజు, పెద్దలు హనుమంత్, ఆనంద్, యాదగిరి, సాయిలు, ఎర్రన్న తో పాటు పాల్గొన్నారు.

## అర్హులైన చేనేత కార్మికులకు అందని పథకాలు

**- అయిజలో క్లస్టర్ నిర్వహణపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు**

**- పక్కదారి పడుతున్న ప్రభుత్వ పథకాలు పట్టించుకోని పాలకవర్గం**

**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ పట్టణం మరియు పరిసర గ్రామాల్లోని చేనేత కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందకపోగా, అర్హులకు దక్కాల్సిన సాయం పక్కదారి పడుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని గద్వాల, గట్టు, రాజోలి ప్రాంతాల్లోని చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున లిఫ్ట్ మిషన్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని, కానీ అయిజ ప్రాంత కార్మికులను ఎందుకు విస్మరిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. గతంలో అయిజ, ఎక్లాస్‌పురం, ఆరగిద్ద గ్రామాలను కలిపి చేనేత క్లస్టర్‌గా ఏర్పాటు చేసినప్పటికీ, ఆ క్లస్టర్‌లో ఎంతమంది కార్మికులు ఉన్నారు, ఎవరికి సభ్యత్వం ఉందనే విషయాలను రహస్యంగా ఉంచుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఎక్లాస్‌పురం గ్రామంలో క్లస్టర్ ప్రారంభోత్సవం కూడా కార్మికులకు కనీస సమాచారం లేకుండా కేవలం కొందరు పాలకుల మధ్యే నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్లస్టర్ పరిధిలోకి వచ్చిన దాదాపు వందకు పైగా లిఫ్ట్ మిషన్ల పంపిణీలో భారీ అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. అర్హులైన కార్మికులు మిషన్ల కోసం క్లస్టర్ పాలకవర్గాన్ని సంప్రదిస్తే, ఒక్కో మిషన్‌కు 10 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. అసలు ఎన్ని మిషన్లు వచ్చాయి, ఎవరికి పంపిణీ చేశారు అనే వివరాలు బహిర్గతం కాకపోవడం వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం అయిజ, ఎక్లాస్‌పురం, ఆరగిద్ద గ్రామాల్లో అసలు క్లస్టర్ నడుస్తుందో లేదో తెలియని అయోమయ స్థితి నెలకొంది. గద్వాల, రాజోలి తరహాలోనే అయిజ ప్రాంతంలోని ప్రతి చేనేత కార్మికుడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందాలని కార్మికులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, క్లస్టర్ నిర్వహణపై విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మరియు అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మార్వో, ఎస్ఐని కలిసిన నాగసానిపల్లి గ్రామ సర్పంచ్





**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ సర్పంచ్ మండగిరి సుజాత రాజశేఖర్, ఉప సర్పంచ్ భరత్ బాబు, వార్డ్ నెంబర్లు మండల తాసిల్దార్ మరియు ఎస్ఐలను విడిగా మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత రాజశేఖర్ మాట్లాడుతూ భూ సమస్యల పట్ల,శాంతిభద్రతల పట్ల గ్రామానికి అన్ని రకాలుగా చట్టపరంగా సహకరించాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగసానిపల్లి గ్రామ సర్పంచ్ మండగిరి సుజాత రాజశేఖర్,ఉపసర్పంచ్ బోరెల్లి భరత్ బాబు, గ్రామ వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకుడు బీరం రాజశేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి అయ్యప్ప సేవ సమితి ఆర్థిక సహాయం



**గోపాలపేట సూర్య** :మండలకేంద్రంలోని పసుపుల ఈశ్వర్ మృతి చెందాడంతో ఆ కుటుంబానికి అయ్యప్ప సేవా సమితి దాదాపు 24 వేల రూపాయలు ఆర్థిక సహాయం కింద అందజేశారు.

## ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేయొద్దు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేయరాదని మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్లు (ఆర్ఎంపీలు) తమ పరిధికి మించి,అంటే కేవలం ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం కావాలని,ఇంజెక్షన్లు ఇవ్వడం, ప్రసవాలు, గ్లూకోజ్ పెట్టడం వంటివి చేయకూడదని సూచించారు. తప్పుడు వైద్యం వల్ల రోగుల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, అర్హత లేకపోయినా పరీక్షలు చేయడం,మందులు రాయడం వంటివి చేయరాదని ,ప్రభుత్వ నిబంధనలు పాటించాలని,అవసరమైతే తనిఖీలు చేసి,క్లినిక్‌లను సీజ్ చేస్తామని ఆర్ఎంపీలను ఆయన హెచ్చరించారు.

## కుక్కల దాడిలో 50 గొర్రె పిల్లలు మృతి



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** అమరచింత మండలం చంద్రప్ప నాయక్ తండ లో వీధి కుక్కల దాడిలో దాదాప 50 గొర్రె పిల్లలు మృతి చెందినట్లు యజమాని ఎం వెంకట రాములు తెలిపారు. చిన్నపిల్లల కావున జాలీ లో వేసి పెద్ద గొర్రెలను మేపడానికి కూడా జరిగిందని మధ్యాహ్నం వచ్చి చూసేసరికి గొర్రెపిల్లలు ఇలా చనిపోయి ఉండడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## జిల్లాల పునర్విభజన సర్దుబాట్లు సమర్ధ నీయం

### - ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ హుస్సేన్

**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లాల పునర్విభజన సర్దుబాట్లు సమర్ధనీయమని ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటుచేసిన 33 జిల్లాలను సమీక్షంచి జిల్లాల పునర్విభజనకు ఆదేశాలు జారిచేయడము సమర్ధనీయమని పేర్కొన్నారు. లోక్ సభ నియోజకవర్గ ప్రాతిపదికన ఒక జిల్లాను ఏర్పాటు చేయాలని, శాసనసభలో ఉన్న మండలాలన్నీ ఒకే జిల్లాలో ఉండేటట్టు తగు జాగ్రత్తలు తీసుకుంటే పాలన సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సానుకూలంగా ఉండటం తో పాటు ప్రభుత్వ ధనం వృథ కాదని తెలిపారు. గత ప్రభుత్వం పూర్తిగా రియల్ ఎస్టేట్ ప్రాతిపదికన ప్రభుత్వ సమీకృత భవనాలు నిర్మించి, భూముల విలువలు పెంచుకొని,సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేశారని ప్రకటనలో విమర్శించారు.

## 11 రోజులుగా కొనసాగుతున్న రైతుల పోరాట ధర్నా



**రేవల్లి సూర్య న్యూస్ :** తమ గ్రామాలలో తాత ముత్తాత ల నుంచి తరతరాలుగా సాగు చేసుకుంటున్న తమ భూమి తమాకు ప్రాణం అంటూ ఆయా గ్రామాల రైతులు, గ్రామస్తులు ప్రభుత్వ నిర్ణయం కు వ్యతిరేకంగా గత 11 రోజులుగా ధర్నా చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు కొత్తగా ప్రాజెక్టు పేరుతో మమ్మల్ని నిరాశ్రయులను చేయకండి. మా ఊరు మాకు కావాలి.. మా బతుకు మమ్మల్ని బతకనివ్వండి" అంటూన్నారు. గొల్లపల్లి, చిర్కపల్లి, చెన్నారం గ్రామాల రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టుపై గత పదకొండు రోజులుగా గ్రామస్తులు చేస్తున్న ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. ప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం గొల్లపల్లి డ్యామ్ నిర్మిస్తే సుమారు 1352 ఎకరాల సాగుభూమితో పాటు, ఎన్నో నివాస గృహాలు జలసమాధి అయ్యే ప్రమాదం ఉంది. ఈ నిర్ణయం తమ ఉనికికే ముప్పు తెచ్చిపెడుతుందని మూడు గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూసేకరణ పేరుతో అధికారులు ఒత్తిడి తెస్తే సహించేది లేదని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. పదకొండు రోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రాజెక్టు ప్రతిపాదనను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ధర్నాలో మూడు గ్రాముల ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లిని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడం లక్ష్యం

### - హనుమాన్ దేవాలయం కోసం పది లక్షలు మంజూరు : సర్పంచ్ వాగ్యనాయక్





**కోయిల్ కొండాసూర్యన్యూస్ :** మహబూబ్నగర్ జిల్లాలోని కోయిలకొండ మండలంలోఉన్న అయ్యవారిపల్లి గ్రామపంచాయతీని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని సర్పంచ్ వాగ్యనాయక్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి కృషి వల్ల ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి పది లక్షలు హనుమాన్ గుడి నిర్మాణం కోసం మంజూరయ్యారని వారు తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు హనుమాన్ దేవాలయం నిర్మాణం కోసం కొలతలతో పాటు స్థలాన్ని అధికారులు పరిశీలించారని తెలియజేశారు. పనులు కూడా వేగవంతంగా పూర్తి అవుతాయని సర్పంచ్ తెలియజేశారు. నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి కి శివకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏఈ వెంకటేష్, రాజేందర్ రెడ్డి, చందు నాయక్, తుకారం, గోపాల్ రెడ్డి బోడే నాయక్, డాక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి దశ భూసేకరణ వేగవంతంగా చేయాలి

### - భూ సేకరణ పనుల్లో అలసత్వం వహించిన అధికారులపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆగ్రహం

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల చివరి విడత భూసేకరణ పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం హాల్‌లో జిల్లాలోని ఆర్డీవోలు, నీటి పారుదల, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల అధికారులు, తహసీల్దార్లతో సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు కావాల్సిన చివరి దశ భూసేకరణ పనులు వేగంగా జరగాలని, సాగునీటి ప్రాజెక్టులకు ఆటంకం లేకుండా సత్వరమే పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ పనుల్లో తీవ్ర జాప్యం చేస్తున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా మార్పు రాదా అని తీవ్రంగా హెచ్చరించారు. జిల్లాలోని తాడూరు, బిజినేపల్లి, వె ల్దండ, కల్వకుర్తి, తిమ్మాజిపేట, ఊర్కొండ వంగూరు మండలాల్లో సేక రిస్తున్న భూసేక రణపై రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇప్పటికే జిల్లాలో నిర్మాణ దశలో జరుగుతున్న ఎత్తిపోతల పథకాలకు కావాల్సిన భూసేకరణ పనులను పెండింగ్‌లో లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌క ర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో జాతీయ రహదారి కోసం భూ సేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం లో భాగంగా ఇంకా సేకరించాల్సిన భూమి ఎంత ఉందో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఇంకా కావాల్సిన భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అరుణ రెడ్డి, ఆర్డీవో, నీటి పారుదల శాఖ అధికా రులు, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు

## ఎదిర పి.హెచ్ సిని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ విభాగాన్ని పరిశీలించి, ఆసుపత్రికి వచ్చే ఔట్‌పేషెంట్ల వివరాలను అక్కడి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓపీలో ఎలాంటి రకాల కేసులు వస్తున్నాయో వివరాలు సేకరించారు. అనంతరం ఇన్‌పేషెంట్ వార్డు, ల్యాబ్, ఔషధాలను నిల్వ ఉంచే డ్రగ్ స్టోర్, ప్రసూతి విభాగం తదితర విభాగాలను పరిశీలించారు. వార్డులను సందర్శిస్తూ రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అన్ని రకాల అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో జరుగుతున్న డెలివరీల వివరాలను తెలుసుకున్న కలెక్టర్, ప్రతి నెల గర్భిణీల జాబితా ప్రకారం వారికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు మెడికల్ ఆఫీసర్ డా. నరేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 6 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని వివిధ వార్డులలో ఆరు కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కల్వకుర్తి ప్రాంతానికి 11 వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు, తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అన్నారు, అభివృద్ధిని చూసి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ఎవరి ఏందో ప్రజలకు తెలుసని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, నియోజవర్గానికి 3500 ఇందిర ఇండ్లు మంజూరు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులను అందించి పేద ప్రజల కల నెరవేర్చిందన్నారు, మహిళ కోసం ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, అందించి వారికి అండగా నిలుస్తుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదలకు ఒక భరోసాని అభివృద్ధిని చూసి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, టీపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, ఏఈ షబ్బీర్ అహ్మద్, తహసిల్దార్ ఇబ్రహీం, నాయకులు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ యాదవ్, శాన్వాజ్ ఖాన్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు జిల్లెల్ల రాములు, సతీష్ కుమార్, రమ కాంత్ రెడ్డి, గోరేటి శ్రీనివాసులు, ఎజాస్, సంతు యాదవ్, బొమ్మ ఆంజనేయులు, జమ్ముల శ్రీకాంత్, రవీందర్, ఆరిఫ్, రాకేష్, చిన్న, ప్రవీణ్, మక్బూల్, దామోదర్ గౌడ్, పర్వపాకుల శేఖర్, దున్న సురేష్, దున్న భాస్కర్, తదితరులు ఉన్నారు.

## కొత్త రాజోలిలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించండి అంటూ : తహసీల్దార్‌కు వినతి పత్రం



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలోని కొత్త రాజోలి ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని నిర్మించాలని కోరుతూ స్థానిక ప్రజలు మరియు నాయకులు నేడు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న కార్యాలయాలు పాత రాజోలి లో ప్రైవేటు భవనాలలో ఉండటం వల్ల, స్థల విస్తీర్ణం సరిపోక మరియు రాకపోకలకు దూరం అవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ?కొత్త రాజోలిలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, అక్కడ కార్యాలయాలు నిర్మిస్తే ప్రజలకు రవాణా పరంగా మరియు ఇతర సౌకర్యాలు కొత్త రాజోలి అభివృద్ధి ఉంటుందని వివరించారు.. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళతానని అన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా కొండ శ్రీహరి బాధ్యతలు స్వీకరణ



**మల్దకల్ సూర్య న్యూస్:** ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని నూతన ఎస్సై కొండ శ్రీహరి తెలిపారు. మల్దకల్ నూతన ఎస్సైగా కొండా శ్రీహరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఎస్సైగా పనిచేస్తూ మల్దకల్ మండలం కు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న నందికర్ జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం కు ఎస్సైగా బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న ఎస్సై నందికర్ ను పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## నూతన ఎస్ఐగా నందికర్ బాధ్యతల స్వీకరణ



**ధరూర్ సూర్య న్యూస్ :** ధరూర్ మండల కేంద్రానికి నూతన ఎస్సైగా నందికర్ బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షించడానికి కృషి చేస్తానని ఎస్సై నందికర్ తెలిపారు.

## జి.రాఘవేంద్ర రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి. రాఘవేంద్ర రెడ్డి జన్మదినం సందర్భంగా పూల బొక్కే ఇచ్చి, శాలువతో ఘనంగా సత్కరించి,కేక్ కట్ చేపించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

### - డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్



**పాలమూరు సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జాబ్ కాలెండర్ ను విడుదల చేయాలని,నిరుద్యోగ భృతి అమలు చేయాలనీ డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ జిల్లా గ్రంథాలయ ఎదురుగా సంతకాల సేకరణ చేపట్టారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు,ఆనంద్ భాను ప్రసాద్, అరవింద్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి

### - సర్పంచ్ చెంది వెంకటమ్మ వెంకటస్వామి

### - మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు



**పెద్దకొత్త పల్లి. సూర్య న్యూస్ :** సీఎం సహాయ నిధి ఎంతో మంది నిరు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని చెన్నపురావుపల్లి గ్రామ సర్పంచ్ చెంది వెంకటమ్మ వెంకటస్వామి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి కి సీఎం సహాయ నిధి ద్వారా సర్పంచ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శుక్రవారం పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లి గ్రామానికి చెందిన బత్తుల చిన్న శివయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. విషయం గ్రామానికి చెందిన సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మంత్రిజూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి ద్వారా బత్తుల చిన్న శివయ్య చికిత్స కొరకు జూపల్లి కృష్ణారావు సహాయ సహకారంతో చెన్నపురావుపల్లి గ్రామ సర్పంచ్ చెంది వెంకటమ్మ వెంకటస్వామి,ఉపసర్పంచ్ తిప్ప నాగరాజు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చెంది వెంకటమ్మ వెంకటస్వామి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితుల్లో సరైన వైద్యని చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నవారు సీఎం సహాయనిధి ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఓ గొప్ప వరం లాంటిదని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకొండ రాంబాబు సెట్,తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గులాం రసూల్,వార్డు మెంబర్ గోదా కృష్ణయ్య,మల్లేష్ యాదవ్, ఈదిరాజు,చిన్న వెంకటస్వామి,గడుసు మధుసూదన్,నీరటి శేషయ్య,వంగిడి చెరువు లోకేష్,నాగరాజు రావు, సుదర్శన్,గడుసు మల్లేష్,పెబ్బేటి మల్లేష్,మూగి బాబు,చింతి శ్రీధర్, పెబ్బేటి శంకర్,మైశన్,బోనమోని విష్ణు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాద్వార్ గ్రామ అభివృద్ధికి సహకరించండి

### - మంత్రి వాకిటి శ్రీహరికి మాధ్వార్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వినతి



**మక్తల్ సూర్య న్యూస్:** మండలపరిధిలోని మాద్వార్ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి శనివారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ నేతృత్వంలోని ప్రజా ప్రతినిధుల బృందం మంత్రిని కలిసి గ్రామంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మాద్వార్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు మంత్రి సహకారం కోరడం జరిగిందని తెలిపారు. గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించి, నిధుల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మాద్వార్ గ్రామ ప్రగతికి తన వంతు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.మంత్రిని కలిసిన వారిలో వార్డు మెంబర్ డాక్టర్ ఆశప్ప, ఎన్. నాగరాజ్, వడ్ల శ్రీనివాస్, ఆర్ఎంపి రామకృష్ణ, బిచ్చాలి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి

### - నల్ల బ్యాడ్జీలతో టీఎస్‌యుటిఎఫ్ నిరసన



**పాలమూరు సూర్య న్యూస్ :** సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, ఎన్ ఈ పి రద్దు చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లావ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో నిరసన చేపట్టారు. మహబూబ్నగర్ రూరల్ మండలం ధర్మపూర్, మణికొండ, కోయిలకొండ మండలం గార్లపహాడ్, కేశవాపూర్, అడ్డాకల్ మండల్ పొన్నకల్, కందూరు, జడ్చర్ల మండలం బాదేపల్లి, గొల్లపల్లి, పోలేపల్లి ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలల ఎదురుగా టీఎస్ యుటిఎఫ్ నాయకులు తోటి ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు కే రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రాథమిక ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నిరసన చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**రేవల్లి సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గోపాల్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెన్నారం గ్రామంలో మధుమేహ బాధితుల కోసం ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 54 మంది మధుమేహ బాధితులకు స్క్రీనింగ్ నిర్వహించారు. పరీక్షల్లో నలుగురికి కంటి శుక్లాలు, ఒకరికి డయాబెటిక్ రెటినోపతి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వ్యాధి నిర్ధారణ అయిన ఐదుగురిని తదుపరి చికిత్స కోసం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.మండల వైద్యాధికారులు డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ చాంద్ పాషా మాట్లాడుతూ.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా 'డయాబెటిక్ రెటినోపతి' పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కంటి వైద్య బృందం సభ్యులు, ఆప్తమాలజిస్ట్ పార్వతి, సూపర్ వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్లు మధుబాబు, జ్ఞానేశ్వర్, ఏఎన్ఎంలు విజయలత, లక్ష్మి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీజీఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సులకు దరఖాస్తులు

**పాలమూరు సూర్య న్యూస్:** తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ మహబూబ్ నగర్ జిల్లా బ్రాంచ్లో5 నెలల ఫౌండేషన్ కోర్సు (గ్రూప్-2,3 మరియు 4) తో పాటు బ్యాంకింగ్, ఆర్ ఆర్ బి మరియు యస్ యస్ సి పోటీ పరీక్షల కోచింగ్ కు గాను దరఖాస్తు ఎస్సీడీ డీ సునీత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాదం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9 వ తేదీ నుండి జనవరి 30 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత గల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులు దీనికి అర్హులు అని పేర్కొన్నారు. అభ్యర్థులు "ఏఏఏ.ఒరబఒఎ- ఏఊతిఏళ్రీవ.ఏఙి.అఅ" వెబ్సైటు నందు సంబంధిత డాక్యుమెంట్లతో వివరాలు ఎంట్రీ చేస్తూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8న 55 మార్కులకు జిల్లా కేంద్రం లో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారికి 5 నెలలు ఉచిత హాస్టల్ వసతి, భోజన వసతి, 150 రోజుల శిక్షణ,నాణ్యమైన తరగతులు,విలువైన స్టడీ మెటీరియల్, పర్సనల్ అలవెన్స్ పొందే అవకాశం ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వెబ్ సైట్ www.tsstudycircle.co.in నందు నోటిఫికేషన్ చూడాలని, 8977340006, 8309657774, 9885929862 నెంబర్లను సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

సూర్య www.suryaa.com

శనివారం 10 జనవరి 2026

## తహసిల్దార్ లేక సమయపాలన పాటించని అధికారులు


### - ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



**సూర్య న్యూస్‌మిడ్జిల్:** మిడ్జిల్ మండలంలో తాసిల్దార్ లేకపోవడంతో కార్యాలయ సిబ్బంది సమయానికి రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఎమ్మార్వో గా పనిచేసిన రాజు ప్రమోషన్ తో గత కొన్ని రోజుల క్రితం బదిలీపై వెళ్లారు. అప్పటినుంచి కార్యాలయంలో ఎమ్మార్వో కుర్చీ ఖాళీగా మారింది. జడ్చర్ల ఎమ్మార్వో నర్సింగ్ రావుకు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించిన ఆయన ఇంతవరకు కార్యాలయానికి రాకపోవడం వల్ల గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష కోసం కులము, ఆదాయము సర్టిఫికెట్ల కొరకు తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటూ సతమతమవుతున్నారు. అలాగే గత కొన్ని రోజుల నుండి భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే ఎమ్మార్వో లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యలను మిగతా సిబ్బందికి చెప్పుకుందామని శుక్రవారం తహసిల్దార్ కార్యాలయానికి వస్తే 11:30 అయినా వారు కూడా సమయానికి లేకపోవడంతో ఇబ్బందులు పడుతూ వెను తిరిగి వెళ్ళిపోతున్నారు. కావున ఉన్నత అధికారులు స్పందించి వెంటనే మిడ్జిల్ మండలానికి ఎమ్మార్వో ను నియమించి తమ ఇబ్బందులను తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అడిషనల్ కలెక్టర్‌ను, డీఎస్ఓ, కాశీ విశ్వనాథ్‌లను విచారించిన ఏసీబీ





**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా సమీకృత అధికారుల కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, పౌర సరఫరా శాఖ జిల్లా అధికారి. కాశీ విశ్వనాథ్‌లను శుక్రవారం ఉదయం సుమారు 8 గంటలకు ఏసీబీ డీఎస్పీ. సీ.హెచ్. బాలకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు విచారించారు. ఏసీబీ మహబూబ్‌నగర్ రేంజ్ డీఎస్పీ సీహెచ్.బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ గురువారం రాత్రి ఒక రైస్‌మిల్ యజమానిని సీఎంఆర్ కోట బియ్యం కేటాయింపు కోసం లంచం డిమాండ్ చేసిన కేసులో పట్టుబడ్డ డీఎం జగన్మోహన్, అతని డ్రైవర్ లక్ష్మణ్ నాయక్‌ల విచారణ కొనసాగింపులో భాగంగా శుక్రవారం ఉదయం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, పౌర సరఫరా శాఖ జిల్లా అధికారి.కాశీ విశ్వనాథ్‌లపై ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో వారిని విచారించినట్లు తెలిపారు. అనంతరం డీఎం.జగన్మోహన్‌తో పాటు కారు డ్రైవర్ లక్ష్మణ్ నాయక్‌ను నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచేందుకు అధికారులు హైదరాబాద్‌కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు.

## నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ మరియు ఎస్పీ



**గద్వాల సూర్య న్యూస్ :** నీట్ ప్రవేశ పరీక్ష రాసేందుకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిపాదిత కళాశాలల కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మే నెలలో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం గద్వాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అదనపు ఎస్పి శంకర్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలుగా ఈ కళాశాలల భవనాలను ప్రతిపాదించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కళాశాలల్లో తరగతి గదులు, నీటి వసతి, విద్యుత్, సీసీ టీవీ కెమెరాల పరిస్థితి, ఇతరత్రా సౌకర్యాలపై సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులతో కలెక్టర్ మాట్లాడారు. అదనపు ఎస్పి శంకర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీట్ ప్రవేశ పరీక్ష సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ కె శంకర్, జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు మెరుగైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం

### - ఏడుకోట్ల 67 లక్షలతో 33/11 కె.వి రెండు సబ్ స్టేషన్లకు శంకుస్థాపన
### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రైతన్నలకు మెరుగైన విద్యుత్ ను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు తిమ్మరాశి పల్లి, ఆరవ వార్డు సిలార్ పల్లి లో 33/ 11 కెవి సబ్ స్టేషన్లను టిపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల సంక్షమ పార్టీ అని ఆయన పేర్కొన్నారు, రైతంగం కోసం సాగునీరు తో పాటు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, తిమ్మరాశి పల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ కు మూడు కోట్ల 71 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగిందఅన్నారు, అదేవిధంగా సిలార్ పల్లిలో మూడు కోట్ల 94 లక్షలతో 33/ 11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు, పనులు త్వరితగతిన పూర్తి కావాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ మద్దతు ధర కల్పిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, రైతన్నలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఒక నిబద్ధతతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు, అదేవిధంగా 100 కేవి నాలుగు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, టీపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, విద్యుత్ శాఖ ఎస్సీ నరసింహారెడ్డి, డిఇ శంకరయ్య, ఏఈ శ్రీనివాసులు, తహసిల్దార్ ఇబ్రహీం, కమిషనర్ మహమ్మద్ షేక్, ఏఈ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ యాదవ్, శానవాజ్ ఖాన్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు జిల్లెల్ల రాములు, సతీష్ కుమార్, రమ కాంత్ రెడ్డి, గోరేటి శ్రీనివాసులు, రవీందర్, ఆరిఫ్, రాకేష్, దామోదర్ గౌడ్, పర్షపాకుల శేఖర్, దున్న సురేష్, దున్న భాస్కర్, రైతులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు ఉన్నారు.

# సాయంత్రం వరకూ లైన్‌లోనే యూరియా కోసం రైతుల అవస్థలు

### - యూరియా కోసం గంటల తరబడి నిరీక్షణ
### - నిల్వలు ఉన్నాయంటూ ప్రకటనలు లైన్లలో రైతుల వేదన





**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** యూరియా కోసం రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అధికారులు చెబుతున్నప్పటికీ, రైతులు ఎందుకు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందో అర్థం కావడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం తొలిసారిగా వచ్చి సాయంత్రం వరకూ లైన్‌లో నిలబడినా, రెండు బస్తాలు తీసుకెళ్లేందుకు చాలాసేపు వృథ అవుతోందని రైతులు వాపోతున్నారు. చేనుకు ఎప్పుడు యూరియా వేయాలన్న ఆందోళనతో సమయం గడుస్తుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో పనులు అన్నీ పక్కనపెట్టి యూరియా కోసం వేచి చూడాల్సి వస్తోందని చర్చించుకుంటున్నారు. లైన్ల పొడవు చూసి కొందరు రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు. ఇది రైతులపై అదనపు భారం మోపుతోందని, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయన్న మాటలు కాగితాలకే పరిమితమైపోతున్నాయని, క్షేత్రస్థాయిలో మాత్రం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పంపిణీ వ్యవస్థను సక్రమంగా అమలు చేసి, రైతులు లైన్లలో నిలబడకుండా తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రైతుల ఆగ్రహం మరింత పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

## పేదల సంక్షమమే ప్రభుత్వ ధ్యేయం

### - కళ్యాణ లక్ష్మ ఒక వరం లాంటిది
### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**చారకొండ, సూర్యన్యూస్:** పేదల సంక్షమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని జూపల్లి గ్రామానికి చెందిన అర్కంటి యాదమ్మా, అంకెల పద్మ కు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుక్రవారం కల్యాణ లక్ష్మ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లి భారం కాకుండా కళ్యాణ లక్ష్మ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. పేద ప్రజల సంక్షమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలసింగ్, ఆర్ఐ భరత్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పాలది బాల్ రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రాములు, సంజీవ, లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757